News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :161 | ఖమ్మం | సోమవారం, జూలై 29, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# బోనమెత్తిన పట్నం

హైదరాబాద్ వ్యాప్తంగా వైభవంగా బోనాల జాతర

- భక్తుల రద్దీతో లాల్ దర్వాజ, భాగ్యలక్ష్మి
- ఆలయ పరిసరాలు కిటకిట
- పట్టువస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు
- అమ్మవార్లను దర్శించుకున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి
- నేడు రంగం, అమ్మవారి ఘటాల ఊరేగింపు

వివరాలు 2లో..

## నెలాఖరులోగా రూ.లక్షన్నరలోపు

# రుణమాఫీ

ఆగస్టులో రూ.2 లక్షల్లోపు మాఫీ ప్రక్రియ పూర్తి చేస్తాం

2014లో సీఎం అభ్యర్థిగా జైపాల్‌రెడ్డి పేరు ప్రకటించి ఉంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కల్వకుర్తిలో జైపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ

వివరాలు 2లో..

2014లో తెలంగాణ ఇచ్చినా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నాయకత్వం వహించే నాయకుడి పేరు చెప్పకపోవడం వల్ల కాంగ్రెస్‌కు నష్టం జరిగింది. పార్టీ అధికారంలోకి రాలేదు. 2014లో సీఎం అభ్యర్థిగా జైపాల్‌రెడ్డిని ప్రకటించి ఉంటే కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వచ్చి ఉండేది. రాష్ట్ర ప్రజలను వంచించినందుకు.. అసెంబ్లీ ఎన్నికల్లో భారాసను ప్రజలు ఓడగొట్టారు. అయినా అహంకారంగా మాట్లాడుతుంటే లోక్‌సభ ఎన్నికల్లో గుండుసున్నా ఇచ్చారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు, సంక్షేమ పథకాలకు మద్దతుతోపాటు సూచనలు ఇస్తే కనీసం పంచాయతీ ఎన్నికల్లోనైనా సీట్లు వచ్చే అవకాశం ఉంటుంది.

సీఎం రేవంత్ రెడ్డి



## నీటిపారుదల శాఖపై మంత్రి ఉత్తమ్ సమీక్ష.. కీలక ఆదేశాలు



సీకే న్యూస్ హైదరాబాద్ : నీటిపారుదల శాఖపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహిం చారు. జలసౌధలో జరిగిన ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి ఉత్తమ్. ఈ క్రమంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు ఉత్తమ్. ప్రాధాన్యత ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

వివరాలు 2లో..

## ఎస్‌టీపీపీ-2 విద్యుత్తు తెలంగాణకు కావాలా..? వద్దా..?

సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్న



సీకే న్యూస్ హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం రామగుండంలో నిర్మిస్తున్న ఎస్‌టీపీపీ-2 ప్రాజెక్టులో ఉత్పత్తయ్యే విద్యుత్తు తెలంగాణకు కావాలా? వద్దా? అన్నదానిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఎస్‌టీపీపీ-2 ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిచేసి ఉత్పత్తి ప్రారంభించాలని ఎన్‌టీపీసీ ప్రయత్నిస్తోందన్నారు. అయితే సంస్థతో విద్యుత్తు కొనుగోలు ఒప్పందం కుదుర్చుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం

వివరాలు 2లో..

## జీఎస్టీ కుంభకోణంలో సోమేశ్‌పై కేసు

వాణిజ్యపన్నుల శాఖ ఫిర్యాదుతో సీసీఎస్‌లో నమోదు

ఎఫ్ఐఆర్‌లో అయిదో నిందితుడిగా పేరు

అక్రమాలకు 'స్పెషల్ ఇనిషియేటివ్స్' వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నట్లు వెల్లడి




సీకే న్యూస్ హైదరాబాద్ : జీఎస్టీ కుంభకోణంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌పై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. వాణిజ్యపన్నులశాఖ అదనపు కమిషనర్ ఎస్.వి.కాశీవిశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్(హైదరాబాద్ రూరల్) శివరామప్రసాద్, ఐఐటీ హైదరాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను నిందితులుగా ఉన్న ఈకేసులో అయిదో

వివరాలు 2లో..

## అక్బరుద్దీన్‌కు దమ్ముంటే కొడంగల్ బరిలో నిలవాలి..

బండి సంజయ్ సవాల్

- ఎంఐఎం గోడ మీద పిల్లిలాంటి పార్టీ అంటూ బండి సంజయ్ ఫైర్
- ఎవరు అధికారంలో ఉంటే వారి పంచన చేరుతారని ఎద్దేవా
- కొడంగల్ నుంచి పోటీ చేస్తే డిపాజిట్ కూడా దక్కనివ్వబోమని హెచ్చరిక



సీకే న్యూస్ హైదరాబాద్ : మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీకి ఏమాత్రం దమ్మున్నా వచ్చే ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీ చేయాలని బీజేపీ నేత,

వివరాలు 2లో..

## ఇది ఎన్డీయే ప్రభుత్వం...

# డీఎన్‌ఏ ప్రభుత్వం కాదు

## విజయసాయిరెడ్డికి హోంమంత్రి అనిత కౌంటర్

- అనిత, విజయసాయి మధ్య మాటల యుద్ధం
- హత్యలు జరగకుండా చూడడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్న విజయసాయి
- హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్
- 'శాంతి'-భద్రతల విషయంలో ఎవరు రాజీనామా చేయాలో కాలమే నిర్ణయిస్తుందన్న అనిత

వివరాలు 2లో..



## అసెంబ్లీకి వెళ్లకుంటే రాజీనామా చేయండి



- అసెంబ్లీకి పోనప్పుడు ఆఫ్రికా అడవులకు వెళ్తే ఏంటి? అంటార్కిటికా మంచులోకి వెళ్తే ఏంటి?: జగన్‌పై షర్మిల ఫైర్
- జగన్ మాటలు ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్న షర్మిల
- ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించింది ప్యాలెస్‌లో ప్రెస్‌మీట్లు పెట్టేందుకు కాదని ఆగ్రహం
- ప్రతిపక్ష హోదాకే కాదు.. ఎమ్మెల్యే హోదాకు కూడా జగన్ అర్హులు కాదన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్

వివరాలు 2లో..

## ఇంటి నిర్మాణానికి

# రూ.4 లక్షలు

ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2.50 లక్షలు

రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సింది రూ.1.50 లక్షలు

2024-25 పీఎంఏవై-యు 2.0 పథకం డ్రాఫ్ట్ గైడ్‌లైన్స్ విడుదల

కొత్తగా ఎంపిక చేసే లబ్ధిదారులకే వర్తింపు

నేడు గృహనిర్మాణంపై సీఎం చంద్రబాబు సమీక్ష



సీకే న్యూస్ హైదరాబాద్ : పేదల ఇళ్ల పథకానికి ఒక్క రూపాయి సొంతంగా (పట్టణాల్లో రూ.30 వేలు మినహా) కేటాయించకుండా ఐదేళ్లపాటు కాలం గడిపిన వైకాపా ప్రభుత్వ నిర్వాకంతో కేంద్రం అప్రమత్తమైంది. ఎన్నికల ముందు తమ ప్రతినిధుల బృందాన్ని రాష్ట్రానికి పంపించింది. వైకాపా ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ఇక్కడ ఇళ్ల నిర్మాణాల్లో జరిగిన జాప్యం, వాటిపై జగన్ బొమ్మలు వేయడంపై నివేదిక తెప్పించుకుంది. దీంతో 2024-25 నుంచి అమలుచేయనున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పట్టణ) 2.0 పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను సవరించింది.

వివరాలు 2లో..

# బోనమెత్తిన పట్నం

మాస బోనాల సందడి నెలకొంది. పాత బస్తీతో పాటు పట్నంలో ఎక్కడ చూసిన మహిళ బోనాలు ఎత్తుకుని ఆలయానికి తరలివెళ్తున్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులు లాల్ దర్వాజా శ్రీసింహవాహిని, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవార్లకు మీ క్కులను చెల్లించుకుంటున్నారు. లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి ప్రభు త్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమా ర. మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. చార్మినార్భాగ్యలక్ష్మి అమ్మ వారికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేశారు. కేంద్ర అంబర్పే టి మహంకాళీ, బండి సంజయ్, హర్యానా గవర్నర్బంచారు దత్తాత్రేయచార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యే కపూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆంయ పరిసరాలు కిటకిటగా మారాయి రేపు వాడవాడలా రంగం, అమ్మవారి సుబాల ఉరేగింపు నిర్వహించనున్నారు.

**భూమిపుత్రుల పండుగ : భట్టి**

బోనాల పండుగ భూమి పుత్రుల పండుగ అని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు రాకుండా చూడాలని కోరే పండుగ అన్నారు. నగర ప్రజలను కాపాడుతున్న లాల్ దర్వాజ్ మహంకాళి అమ్మవారు అవి తెలిపారు. విలాంటి ఇబ్బందులు కలగకుం డా. అన్ని వసతులు ప్రభుత్వం సనుకూర్పిందని తెలిపారు. బోనాల జాతరకు ప్రభుత్వం 20 కోట్లు కేటాయించిందని భట్టి తెలిపారు. 10 వేల కోట్లు హైదరాబాద్ నగర అభివృద్ధి కి కేటాయించిందని అన్నారు. నగర అభి వృద్ధి కి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం శాంతి భద్రత లకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# నెలాఖరులోగా రూ.లక్షన్నరలోపు రుణమాఫీ

ఆగస్టులో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పురపాలిక పరిధిలోని కొట్ర తండా వద్ద కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి ఐదో వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, కుటుంబ సభ్యులతో కలిసి సీఎం ఆవిష్కరించారు. అంతకుముందు కల్వకుర్తిలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. "లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల్లోపు పంటరుణాలన్నీ మాఫీ చేయాలని ఓ వ్యక్తి(మాజీ మంత్రి హరీశ్‌రావును ఉద్దేశించి) నాకు సవాల్ విసిరారు.

ఆగస్టులో రుణమాఫీ చేస్తామని నేను చెప్పాను. ఆగస్టు రాకముందే రూ.లక్షలోపు మాఫీ చేసి చూపించాను. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం.

**తండ్రీకుమారుల మధ్యే సమన్వయం లేదు**

కాంగ్రెస్ అధికారంలోకి రావటం వల్లే పేదలకు కష్టాలొచ్చాయని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు అంటున్నారు. పేదలకు కష్టాలు రాలేదు. వారి కుటుంబానికే కష్టాలు వచ్చాయి. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికే మాపై విమర్శలు చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడు శాసనసభకు రావాలని నేనంటే.. ఆయన రారని, తామే వస్తామని, బావ, బావమరుదులమే సమాధానం చెబుతామని ఈ నెల 24న కేటీఆర్ అన్నారు. 25న మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ఉంటే.. 11.30 గంటలకే కేసీఆర్ వచ్చి కూర్చున్నారు. వారి మధ్యే సమన్వయం లేదు. అధికారం కోల్పోయిన బాధ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

జైపాల్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో వంశీకృష్ణ, రాజేశ్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ, చిన్నారెడ్డి, మల్లు రవి, వంశీచంద్‌రెడ్డి, శ్రీహరి, జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు

**కార్యకర్తలకు అండగా ఉంటా**

రాబోయే సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను మోసిన కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా గెలిపించుకునే బాధ్యత తీసుకుంటాం. నేను నాయకుడిని కాదు. కార్యకర్తల్లో కార్యకర్తను. కార్యకర్తలను ప్రజాప్రతినిధిగా గెలిపించి.. సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేసినప్పుడే కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలంతా సమాయత్తం కావాలి.

**జైపాల్‌రెడ్డి సూచనతోనే తెలంగాణ వచ్చింది..**

2023 బడ్జెట్ సమావేశాల్లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. తెలంగాణ బిల్లు సమయంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు తలుపులు మూసి, లైట్లు తీసేసి బిల్లును ఆమోదించుకుందని, తల్లిని చంపి బిడ్డను కాపాడారని తీవ్రమైన ఆరోపణ చేశారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు వచ్చినప్పుడు సభలో గందరగోళం ఏర్పడి.. తెలంగాణ బిల్లు ఆమోదం పొందదని ఆందోళన చెందుతోంటే సభ వాయిదా పడింది. అప్పుడు స్పీకర్‌గా ఉన్న మీరాకుమార్‌కు జైపాల్‌రెడ్డి ఓ సూచన చేశారు. తలుపులు మూసి తెలంగాణ బిల్లు ఆమోదింపజేసుకుంటే కచ్చితంగా తెలంగాణ ఏర్పడుతుందని చెప్పారు. ఆయన సూచనతోనే ఆరోజు తెలంగాణ వచ్చింది. ఆయన ఎప్పుడూ తన సిద్ధాంతాలను వీడలేదు. ప్రజా సమస్యలపై అవిశ్రాంతంగా పోరాటాలు చేశారు" అని ముఖ్యమంత్రి అన్నారు. సభలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపలి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణ, రాజేశ్‌రెడ్డి, శంకర్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మమ్మ, కుమారులు అరవింద్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, కుమార్తె అరుణ, అల్లుడు ఆనంద్‌రెడ్డి, తమ్ముళ్లు పద్మారెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ స్థలాన్ని పరిశీలించిన సీఎం**

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) విశ్వవిద్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 57 ఎకరాల భూమిని సీఎం రేవంత్‌రెడ్డి వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి.. ఆదివారం రాత్రి పరిశీలించారు. స్థలానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించిన సీఎం.. సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంగర నుంచి వర్సిటీ వరకు 200 అడుగుల రోడ్డు పనులు వేగంగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ కుంభకోణంలో సోమేశ్‌పై కేసు

- మొదటి పేజి తరువాయి

నిందితుడిగా సోమేశ్‌కుమార్‌ను చేర్చారు. పన్ను ఎగవేతదార్లకు వీరు సహకరించడం ద్వారా రూ.వేల కోట్ల అక్రమాలు జరిగినట్లు ఆశాఖ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. ఒక్క తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారానే వాణిజ్యపన్నుల శాఖకు రూ.1,000కోట్లకుపైగా నష్టం వాటిల్లగా.. మరో 11 ప్రైవేటు సంస్థలు సుమారు రూ.400కోట్లు ఎగవేసినట్లు ప్రాథమికంగా వెల్లడైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**బిగ్‌లీప్ అక్రమాలు తేలడంతో లోతుగా దర్యాప్తు**

ఎఫ్ఐఆర్‌లోని వివరాల మేరకు.. మానవ వనరులను సరఫరా చేసే బిగ్‌లీప్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పన్ను చెల్లించకుండానే రూ.25.51కోట్ల ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకుని మోసానికి పాల్పడినట్లు తేలిన నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ అంతర్గతంగా విచారణ జరిపింది. వాణిజ్యపన్నులశాఖకు సాంకేతికతను అందించే సర్వీస్ ప్రొవైడర్‌గా ఐఐటీ హైదరాబాద్ వ్యవహరించింది. తెలంగాణలో పన్ను చెల్లింపుదారులు నమోదు చేసే ఐటీ రిటర్న్‌ల్లో అక్రమాలను గుర్తించడంతోపాటు డేటాను విశ్లేషించడం సర్వీస్‌ప్రొవైడర్ చేయాల్సిన పని. పన్నుచెల్లింపుదారుల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సర్వీస్ ప్రొవైడర్ రూపొందించిన 'స్క్రూటినీ మాడ్యూల్' గుర్తించాల్సి ఉంటుంది. కానీ బిగ్‌లీప్ టెక్నాలజీస్ అక్రమాలకు పాల్పడినా ఈ మాడ్యూల్ గుర్తించలేదు. వాణిజ్య పన్నుల శాఖ అంతర్గత విచారణలో తీగ లాగితే డొంక కదిలింది.

**అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు**

బిగ్‌లీప్ అక్రమాల నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ నియమించిన ఓ అధికారి గతేడాది డిసెంబరు 26న ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలో విచారణ జరిపారు. అప్పటి రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రెటరీతోపాటు ఎస్.వి.కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్‌ల మౌఖిక ఆదేశాల మేరకు అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు ఆయన తన నివేదికలో పేర్కొన్నారు. ఐజీఎస్టీలో అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసిన కారణంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు వివరించారు. అలాగే ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలోని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వాణిజ్య పన్నుల శాఖ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నట్లు నివేదికలో వెల్లడించారు. ఈ నివేదిక ఆధారంగా కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్, ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను వాణిజ్యపన్నుల శాఖ వివరణ కోరింది. సోమేశ్‌కుమార్ ఆదేశాలతోనే తాము సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని సూచించినట్లు వారిద్దరు వివరణ ఇచ్చారు. వాణిజ్యపన్నుల శాఖకు సంబంధించి తామెలాంటి సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయలేదని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వివరణ ఇచ్చింది. ఈనేపథ్యంలో తమ శాఖకు, ఐఐటీ హైదరాబాద్‌కు జరిగిన ఒప్పందం గురించి మరింత లోతుగా వివరాలు రాబట్టేందుకు జనవరి 25న స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌కు వాణిజ్యపన్నులశాఖ ఉన్నతాధికారులు లేఖ రాశారు. పలు లోపాలున్నట్లు ఆడిట్ డిపార్ట్‌మెంట్ నివేదిక ఇచ్చింది. డేటా అంతా ఐఐటీ హైదరాబాద్ నియంత్రణలోనే ఉన్నట్లు.. డేటాలో అవసరమైనప్పుడు మార్పులు చేసేందుకు అవకాశముందని వెల్లడించింది.

**వాట్సప్ హిస్టరీతో...**

మరోవైపు ఐఐటీ హైదరాబాద్ నిర్వహణలో ఉన్న డేటాబేస్, ఆడిట్ అప్లికేషన్ల గురించి సీడాక్ నుంచి సైతం వాణిజ్యపన్నుల శాఖ నివేదిక తెప్పించింది. ఈనేపథ్యంలో సీడాక్, ఐఐటీ హైదరాబాద్, వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారుల మధ్య జనవరి 30న ఒక సమావేశం జరిగింది. 'స్పెషల్ ఇనిషియేటివ్స్' పేరిట ఏర్పాటైన వాట్సప్ గ్రూప్ నుంచి ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్ ప్రొ.శోభన్‌బాబుకు తరచూ ఆదేశాలు వచ్చేవని ఆ సమావేశంలో వెల్లడైంది. ఆ గ్రూప్‌లో సోమేశ్‌కుమార్, కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్ సభ్యులుగా ఉన్నట్లు తేలింది. వాట్సప్ గ్రూప్ ఏర్పాటు వెనక ఉద్దేశం గురించి వాణిజ్యపన్నుల శాఖ మరోసారి కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్‌ల నుంచి వివరణ కోరింది. సోమేశ్‌కుమార్ పర్యవేక్షణలోనే ఏర్పాటైన ఆ గ్రూప్‌ను 2022 డిసెంబరులోనే నిలిపివేశామని వారిద్దరు సమాధానమిచ్చారు. ఫొటోలు, వీడియోలు లేకుండా వాట్సప్ చాట్ హిస్టరీలనూ వారు సమర్పించారు. అయితే 2024 ఫిబ్రవరి వరకు ఆ వాట్సప్ గ్రూప్‌లో కార్యకలాపాలు నడిచాయని తేలడంతో ఫొటోలు, వీడియోలతో కూడిన చాట్ హిస్టరీని సమర్పించాలని

వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారులు వారిద్దరికి అత్యవసర మెమో జారీ చేశారు. వారు సమర్పించిన హిస్టరీలో పలు అంశాలు వెలుగుచూశాయి. ఐజీఎస్టీ నష్టాలకు సంబంధించిన పలు నివేదికలను వాటిలో గుర్తించారు. అలాగే జీఎస్టీ చెల్లింపుల్లో అక్రమాల కేసుల్లోనూ రిజిస్ట్రేషన్లను రద్దు చేయొద్దనే ఆదేశాలున్నట్లు తేలింది. వారిద్దరి సెల్‌ఫోన్లను ఉన్నతాధికారులు జప్తు చేశారు. వారిద్దరు హైకోర్టును ఆశ్రయించగా వారి పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. మరోవైపు ఫోరెన్సిక్ ఆడిట్ సక్రమంగా జరిగేలా చూసేందుకు ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్‌ను మార్చాలని ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్‌కు వాణిజ్యపన్నుల శాఖ లేఖ రాసింది. అలాగే అప్పటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎప్పటికప్పుడు ఇచ్చిన సూచనల మేరకే తాము నడుచుకున్నామని పేర్కొంటూ అందుకు సంబంధించిన కొన్ని ప్రతుల్ని వాణిజ్యపన్నుల శాఖకు ఐఐటీ హైదరాబాద్ పంపించింది. ఎస్‌జీఎస్టీ, సీజీఎస్టీలకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటీసుల గురించి మాత్రమే ఆ ప్రతుల్లో ఉన్నట్లు తేలింది. కాశీవిశ్వేశ్వరరావు చెప్పినట్లు ఐజీఎస్టీకి సంబంధించి లేకపోవడం గమనార్హం.

# అసెంబ్లీకి వెళ్లకుంటే రాజీనామా చేయండి

ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతానని జగన్ అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శమని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇంతకుమించిన పిరికితనం, చేతకానితనం, అహంకారం ఎక్కడా కనిపించదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నమ్మి గెలిపించి, అసెంబ్లీకి పంపిన ప్రజలను ఇలా వెర్రిగా, వింతగా మోసం చేయడం, ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లిందని ధ్వజమెత్తారు. అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడం దివాలాకోరుతనమని మండిపడ్డారు.ఎమ్మెల్యే అంటే మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ అని,

మెంబర్ ఆఫ్ మీడియా అసెంబ్లీ కాదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేగా గెలిచింది చట్ట సభల్లో ప్రజల గొంతుక అవడానికా? లేదంటే మీడియా ముందు సొంత డబ్బా కొట్టుకోడానికా? అని షర్మిల ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో అవినీతి, దోపిడీ తప్ప ఇంకేం లేదని, అధికార పక్షం శ్వేతపత్రాలు విడుదల చేస్తుంటే తాపీగా ప్యాలెస్‌లో కూర్చుని మీడియా మీట్‌లు పెట్టేందుకు ప్రజలు మిమ్మల్ని గెలిపించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసెంబ్లీకి పోనని చెప్పే జగన్ ప్రతిపక్ష హోదాకే కాదు, ఎమ్మెల్యే హోదాకు కూడా అర్హులు కాదని, వెంటనే రాజీనామా చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పోనప్పుడు ఆఫ్రికా అడవుల్లోకి వెళ్తే ఏంటి? అంటార్కిటికా మంచులోకి వెళ్తే ఏంటని జగన్‌పై షర్మిల ఫైరయ్యారు.

# అక్బరుద్దీన్‌కు దమ్ముంటే కొడంగల్ బరిలో నిలవాలి..

- మొదటి పేజి తరువాయి

కేంద్రమంత్రి బండి సంజయ్ సవాలు విసిరారు. వచ్చే ఎన్నికల్లో అక్బరుద్దీన్‌ను కొడంగల్ నుంచి బరిలోకి దింపి గెలిపించి డిప్యూటీ సీఎం పదవి ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు బండి ఇలా స్పందించారు. ఆ స్థానం నుంచి ఆయనను బరిలోకి దింపితే డిపాజిట్ కూడా దక్కనివ్వబోమని హెచ్చరించారు. ఎంఐఎం గోడ మీద పిల్లిలాంటి పార్టీ అని, ఎవరు అధికారంలో ఉంటే వారి పంచన చేరడం ఆ పార్టీకి అలవాటేనని ఎద్దేవా చేశారు. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో బోనాల పండుగకు ప్రభుత్వం

రూ. 5 లక్షలు మాత్రమే ఇస్తే, రంజాన్ పండుగకు రూ. 33 కోట్లు ఇచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తామని చెప్పారు.

# నీటిపారుదల శాఖపై మంత్రి ఉత్తమ్ సమీక్ష.. కీలక ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి

క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలని సూచించారు.ప్రాధాన్యత ప్రాజెక్టులకు నిధుల కొరత ఉండదని, ప్రాజెక్టు పనులు సకాలంలో పూర్తి కావాల్సిందేనని ఆదేశించారు మంత్రి ఉత్తమ్. ఈ క్రమంలో మాజీ సీఎం కేసీఆర్ పై ఘాటైన వ్యాఖ్యలు చేసారు ఉత్తమ్... కేసీఆర్ పాలనలోనే కాళేశ్వరం కట్టారని, వారి పాలనలోనే కూలిందని అన్నారు. కాళేశ్వరం కూలడానికి పూర్తి బాధ్యత కేసీఆర్ కుటుంబానిదే అన్నారు.ద

# ఇది ఎన్డీయే ప్రభుత్వం... డీఎన్ఏ ప్రభుత్వం కాదు

ఏపీ హోంమంత్రి అనిత, వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. హోంమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం గడప కూడా దాటడంలేదని విజయసాయి విమర్శించారు. 'బొల్లి' మాటలతో కాలక్షేపం చేయడం వల్లనే రాష్ట్ర భయం గుప్పిట్లోకి వెళ్లిపోయిందని పేర్కొన్నారు. హత్యలు జరగకుండా చూడడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, అందుకు హోంమంత్రే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. నైతిక బాధ్యత వహించి హోంమంత్రి రాజీనామా చేయాలని విజయసాయి డిమాండ్ చేశారు. దీనిపై హోంమంత్రి అనిత స్పందించారు. 'శాంతి'-భద్రతల విషయాల్లో మీరు రాజీనామా చేయాలో, నేను రాజీనామా చేయాలో కాలమే త్వరలో నిర్ణయిస్తుందని కౌంటర్ ఇచ్చారు. అయినా ఇది డీఎన్ఏ ప్రభుత్వం కాదు... ఇది ఎన్డీయే ప్రభుత్వం... ప్రజలు బాగానే ఉన్నారు... దొంగలే కోటల్లో దాక్కుని ప్రెస్ మీట్లు, ఎక్స్ లో రెట్టలు వేస్తున్నారు అని అనిత విమర్శించారు.

# ఎస్‌టీపీపీ-2 విద్యుత్తు తెలంగాణకు కావాలా..? వద్దా..?

- మొదటి పేజి తరువాయి

చేస్తోందని ఆరోపించారు. "రామగుండంలో చేపట్టిన 4 వేల మెగావాట్ల సూపర్ థర్మల్ పవర్ ప్లాంటులో ఎన్‌టీపీసీ 800 మెగావాట్ల సామర్థ్యం గల 2 యూనిట్లను ఇప్పటికే కేంద్రం అందుబాటులోకి తెచ్చింది. ఈ 1600 మెగావాట్లలో 85 శాతాన్ని తెలంగాణ అవసరాలకే ఉపయోగిస్తున్నారు. ఇక మిగిలిన 2,400 మెగావాట్ల ప్రాజెక్టునూ వీలైనంత త్వరగా ప్రారంభించి రాష్ట్రానికి విద్యుత్తు భద్రత కల్పించాలని భావిస్తోంది. ఇందుకోసం టీఎస్‌ట్రాన్స్‌కో ఎన్‌టీపీసీతో కొనుగోలు ఒప్పందం చేసుకోవాలి. అది జరిగితేనే తగినంత బొగ్గు అందుబాటులో ఉంచుకోవడంపై ఎన్‌టీపీసీ కసరత్తు ప్రారంభిస్తుంది. అయితే ఈ అంశంపై ఎన్‌టీపీసీ ఎన్నిసార్లు లేఖలు రాసినా టీఎస్ ట్రాన్స్‌కో స్పందించడంలేదు. విషయాన్ని స్పష్టం చేస్తే విద్యుత్తును దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాలకు విక్రయించేందుకు వీలుంటుంది. తెలంగాణలో విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని పెంచి రాష్ట్ర ప్రజలకు తగినంత అందుబాటులో ఉంచేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంలేదు. ఇప్పటికైనా ఎన్‌టీపీసీ రాసిన లేఖలపై స్పందించి విద్యుత్తు కొనుగోలు ఒప్పందం చేసుకుంటే రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుంది" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు

- మొదటి పేజి తరువాయి

అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటా నిధుల్ని కేటాయించాల్సిందేనని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు పథకానికి సంబంధించిన డ్రాఫ్ట్ గైడ్‌లైన్స్‌ను ఎన్నికల ముందే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ పంపింది. కేంద్రం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం చూస్తే.. ఈ పథకం కింద కొత్తగా ఎంపిక చేసే లబ్ధిదారులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4లక్షలు అందనుంది. ఇందులో కేంద్రం తన వాటాగా రూ.2.50 లక్షలు అందించనుంది. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా కచ్చితంగా మరో రూ.1.50 లక్షలు ఇవ్వాలని స్పష్టం చేసింది. సాంకేతికతను వినియోగించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే నిర్మాణాలకు కేంద్రం అదనంగా మరికొంత సాయాన్ని అందించనుంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తర్వాత దాదాపు ఇదే సాయం ఖరారయ్యే అవకాశమున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. గృహనిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నిర్వహించనున్న సమీక్షలో అధికారులు ఇదే విషయాన్ని నివేదించనున్నారు.

**పట్టణాభివృద్ధి సంస్థల్లోని పేదలకు మరింత మేలు**

దేశవ్యాప్తంగా పీఎంఏవై(పట్టణ)-2.0 పథకం కింద ప్రధాని మోదీ 3 కోట్ల ఇళ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఇటీవల ప్రకటించారు. ఇందులో పట్టణ ప్రాంతాల్లోని పేదలకు కోటి ఇళ్లు నిర్మిస్తారు. రాష్ట్రంలో పట్టణాభివృద్ధి సంస్థల్లోని పేదలకూ ఈ పథకం వర్తించనుంది. ఆంధ్రప్రదేశ్‌లో 23 పట్టణాభివృద్ధి సంస్థలున్నాయి. ఇక్కడి పేదలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలతోపాటు ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30 వేలు అందనుంది.

**అప్పట్లో వైకాపా ప్రభుత్వాన్ని తప్పుపట్టిన కేంద్రం**

అధికారంలో ఉండగా జగన్ 30 లక్షల మందికి ఇళ్ల పట్టాలు అందించినట్లు ప్రచారం చేసుకున్నారు. కానీ 20 లక్షల మందికే ఇచ్చారు. ఇందులో 18.64 లక్షల ఇళ్ల నిర్మాణాలను చేపట్టారు. అందులో 6.50 లక్షల ఇళ్లు పూర్తయ్యాయి. 4 లక్షల ఇళ్లు పునాది దశ కూడా దాటలేదు. మిగతావన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. గతంలో పట్టణాలు, పట్టణాభివృద్ధి సంస్థల్లో ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రం రూ.1.50 లక్షలు అందించింది. దీంతోపాటు పట్టణాభివృద్ధి సంస్థల్లో ఉపాధిహామీ పథకం కింద మరో రూ.30వేలు ఇచ్చింది. కానీ వైకాపా ప్రభుత్వం పట్టణాల్లో ఒక్కో ఇంటికి రూ.30 వేల చొప్పున అందించి చేతులు దులిపేసుకుంది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో అయితే డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని దాదాపు 2 లక్షల మందికి ఇళ్లే మంజూరుచేయలేదు. దీన్ని గుర్తించిన కేంద్రం అప్పట్లోనే వైకాపా ప్రభుత్వాన్ని తప్పుపట్టింది. పట్టణాల్లో ఇళ్ల నిర్మాణానికి వైకాపా సర్కార్ ఇచ్చే డబ్బులు సరిపోవని తేల్చిచెప్పింది. అయినా జగన్ లెక్కచేయలేదు. అంతేకాకుండా కేంద్రం గృహ నిర్మాణాల కోసం ఇచ్చిన రూ.5 వేల కోట్లను ఇతర వాటికి మళ్లించారు.

# పునరావాస కేంద్రాలలో పులిహార ప్యాకెట్ల పంపిణీ.

● మదర్ ఎన్జీవో వ్యవస్థాపకులు మాగంటి వెంకటేశ్వర రావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జూలై 28, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం గోదావరి వరద ప్రభావంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాలుగు పునరావాస కేంద్రాలలో అనగా కస్తూర్బా పాఠశాల బూర్గంపాడు జడ్పీహెచ్ఎస్ రెడ్డిపాలెం తాళ్లగొమ్మూరు కమ్యూనిటీ హాల్ మరియు ఐటిసి పునరావాస కేంద్రాలలో మదర్ ఎన్జీవో స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాగంటి వెంకటేశ్వరరావు గోదావరి వరద ప్రభావ నిర్వాసితుల కు అక్కడే ఉంటూ సేవలందిస్తున్న సిబ్బందికి అందరికి పులిహార ప్యాకెట్లను పంచిపెట్టడం జరిగింది, అలాగే గతంలో కూడా వరదలు వచ్చినప్పుడు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మరియు సుభాష్ నగర్ తదితర ముంపు ఆవాస కేంద్రాలలో 500 మందికి దుప్పట్లు చెప్పులు మదర్ ఎన్జీవో వితరణ చేయడం జరిగింది గోదావరి ఉధృతాన్ని బట్టి నిర్వాసితులకు మరిన్ని సేవలు అందించడానికి మరియు అధికారులకు సిబ్బందికి సహాయ సహకారా లు తమ వంతుగా అందించడానికి మదర్ ఎన్జీవో అన్నివేళలా ముందుంటుందని తెలియజేశారు.

# ఉజ్జీవ అమ్మవరు మహంకాళి మాతను దర్శించుకున్న ..బుడ్డ స్వర్ణలతో భాగ్యరాజ్



సి.కె న్యూస్ చేగుంట జులై 28 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )ఆదివారం 28 7 2024 నాడు తూప్రాన్ లోని శ్రీ శ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతరను అత్యంత వైభవోపేతంగా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో అమ్మవారి దర్శనం చేసుకున్న చందాయిపేట తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్.మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ కుటుంబ సమేతంగా దర్శనంచేసుకోవడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ పరిధిలో పట్టణ ప్రజలు అందరూ అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతోని పాడిపంటలతోని సుఖ సంతోషాలతో అమ్మదాయతోని చల్లగా ఉండాలని కోరుకుంటూ తూప్రాన్ మున్సిపల్ పట్టణ ప్రజలకు బోనాల పండుగ శు భాకాంక్షలు

# విద్యుత్ సమస్య ,రైతుల భూ సమస్యలను, పరిష్కరించాలి

● డి ఈశ్వర్ సిపిఎం జిల్లా నాయకులు



సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:స్థానిక మండల పరిధిలోనీ ఆదివారం కొండూరు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే చేయడం జరిగింది. అనేక సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకోవడం తెలుసుకోవడం జరిగింది . ఆ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ దాదాపు 200 మందికి పైగా రైతుల భూములు ఒక రైతు పేరు మీద భూమి ఉంటే మరో రైతు సాగులో ఉన్నారు ఈ భూములను సర్వేయర్ తో సర్వే చేయించి మోకా పంచనామా చేసి, రైతులకు న్యాయం చేయాలి, తూంకుంట వాగు నుండి కొండూరు ఊర చెరువు వరకు కాలువ నిర్మాణం చేసి రైతులకు సాగునీరు అందించాలి ఆ కాల్వ కింద 600 ఎకరాల సాగు భూమి ఉన్నదనీ వారు తెలిపారు ఆరు వారాల ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి. జడ్పీహెచ్ఎస్ స్కూల్ నుండి కొత్త కుంట వరకు లెవెన్ కె.వి విద్యుత్ తీగలు గ్రామం నడి వీధుల్లో ఉన్నాయి వాటిని తొలగించి మరో మార్గం గుండా విద్యుత్తు లైన్ ఇవ్వాలనీ వారు తెలిపారు భీమా కాల్వ తుంకుంట తండా దగ్గర తెగిపోయి నీళ్లు రావడం లేదు. గత ఐదు రోజుల నుండి జూరాల ప్రియదర్శిని కాలువ నుండి నీళ్లు వదిలినా నేటి వరకు చివరి ఆయకట్టుకు నీళ్లు రాలేదనీ ఆయన అన్నారు అధికారులు స్పందించి వెంటనే చివరి ఆయకట్టుకు నీళ్లు వచ్చే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు హనుమంతు,శాఖ కార్యదర్శి పిల్ల గౌడ్,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు , దేవమ్మ, కుర్మయ్య, జయమ్మ, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు

# వరద పూర్తి స్థాయిలో తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలి.

● ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్,



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28, భద్రాచలంలోని గోదావరి వరద క్రమంగా తగ్గుతున్నందున వరద ముంపునకు గురి అయిన కొత్త కాలనీ ఏఎంసీ కాలనీ అశోక్ నగర్ కాలనీ ప్రజలను వరద పూర్తి స్థాయిలో తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

ఆదివారం భద్రాచలంలోని వరద ముంపుకు గురి అయిన కొత్త కాలనీ మరియు విస్తా కాంప్లెక్స్ లోని స్లూయిస్ పాయింట్లు ఆయన పరిశీలించారు. స్లూయిస్ పాయింట్ నుండి గోదావరి లోకి వరద నీరు పోయే మార్గాన్ని ఆయన పరిశీలించారు. అలాగే కొత్త కాలనీ వద్ద దగ్గర ఉన్న బురద నీటిని గోదావరిలోకి వదిలే ప్రక్రియను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ గోదావరి వరదలు క్రమంగా తగ్గుతూ వస్తుందని, కానీ వరద అనేది ఎప్పుడు వస్తుందో తగ్గుతుందో చెప్పలేమని, వరద పూర్తిస్థాయిలో తగ్గేవరకు సిడబ్ల్యుసి అధికారులు ఎప్పటికప్పుడు స్లూయిస్ పాయింట్ దగ్గర మోటార్లు ద్వారా వరద నీటిని గోదావరి లోని వదులుతూ ఉండాలని అన్నారు. సిబ్బంది 24 గంటలు గోదావరి వరద ప్రవాహాన్ని కనిపెడుతూ ఉండాలని అన్నారు. వరద తగు ముఖం పడుతుందని ప్రజలు గోదావరి కరకట్టల వైపు వస్తూ ఉంటారని వారిని రాకుండా చూడాలని, కొందరు సెల్ఫీలు ఫోటోలు దిగడానికి సరదా కొరకు గోదావరి పరిసరాలకు వస్తుంటారని వారిని రాకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేసి రాకుండా నివారించాలని అన్నారు. సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని అత్యుత్సాహం ప్రదర్శించి ప్రమాదాల బారిన పడకూడదని జిల్లా యంత్రాంగం ఆదేశాలు పాటించి ప్రజలు ఎవరు గోదావరి కరకట్ట వైపు రాకూడదని అన్నారు. ప్రస్తుతం గోదావరి గంట గంటకు తగ్గుతూ వస్తుందని వరద ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది పూర్తిస్థాయిలో వరదలు తగ్గేవరకు వారికి అప్పగించిన పనులను జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. నన్నపనేని మోహన్ పాఠశాలలో ఉంటున్న వరద బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించామని, గోదావరి పూర్తి స్థాయిలో తగ్గిన తర్వాతనే ఆ కాలనీలో ప్రజలు కాలనీ లోని పరిసరాలను శుభ్రం చేసిన తర్వాతనే వెళ్లాలని అందుకు అధికారులు పునరవాస కేంద్రంలోని ప్రజలను ఇండ్లకు వెళ్లకుండా చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అంకిత్, సి డబ్ల్యూ సి డి ఈ మస్తాన్రావు, ఏఈ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ పోరాట పటిమ మరువలేనిది




● మాస్ లైన్ నేత సంస్మరణ సభలో రాష్ట్ర మంత్రి పొంగులేటి

సికె న్యూస్ ప్రతినిధి,,ఖమ్మం: సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ నిరంతరం పేదల బాగు కోసం తపించి చేసిన పోరాటాలు మరువలేనివని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభకు హాజరై.. ఆయన చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, నాయకులు గుమ్మడి నరసయ్య, గొకినేపల్లి వెంకటేశ్వర్లు, పద్మ అన్వేష్, గుర్రం ఆచ్చయ్య, వి.మనోహర్ రాజు, ఆవుల వెంకటేశ్వర్లు, ముద్ద బిక్షం, జి.రామయ్య సీవై.పుల్లయ్య, ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ సంఘం చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షునిగా పేరేపల్లి స్వామి గౌడ్



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జూలై 27:చౌటుప్పల్ మున్సిపాలిటీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీకి చెందిన పేరేపల్లి స్వామి గౌడ్ ను నియమిస్తూ అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు ఊదరి వెంకటేష్ మహజన్ ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బోయ రామచంద్రం, ఊదరి నరసింహ, దొనకొండ కృష్ణ ,గ్యార సుధాకర్, బద్రి గాలయ్య, బోయ లింగస్వామి, చింతల సుదర్శన్, తాడేపల్లి శేఖర్, చీమల శ్రీనివాస్ యాదవ్, రెడపాక నరసింహ ,బోయ మల్లేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ కంపెనీ సౌజన్యంతో నూతన వాటర్ ఫిల్టర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 28.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఫైల్మాన్ పురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ను దీవీస్ కంపెనీ సౌజన్యంతో గ్రామ ప్రజలకు మంచినీరు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినారు.

ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కనుక లా కిష్టయ్య పైల్వాన్ పురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు మాజీ ఎంపీటీసీ రమేష్ జాంగిర్ మాజీ ఎంపీటీసీ భాగ్యమ్మ ఉప సర్పంచ్ నరేష్ సాయి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు గ్రామ ప్రజలకు మంచినీటి కోసం ఫిల్టర్ ఏర్పాటు చేసిన దివిస్ కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో మండల మరియు జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ నూతి రమేష్ మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి బద్దం సంజీవరెడ్డి పులిపాలుపుల రాములు గౌడ్ గరిసె రవి మాజీ ఎంపీటీసీ సతీష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ బెలిదే నాగేశ్వర్ సేటు చెరుకు శివయ్య గౌడ్. యుగేందర్ రెడ్డి పబ్బు ఉపేందర్ బోస్

# గ్యాస్ సబ్సిడీ అందరికీ ఇవ్వాలి.

● అర్హులైన వారందరికీ ఉచిత కరెంటు అందించాలి.

● అర్హులైన వారందరికీ ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి.

● అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో నిరసన.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ కార్యదర్శి డి . సీతా లక్ష్మి , మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గ్యాస్ సబ్సిడీ అందడం లేదని అన్నారు. 200 యూనిట్ల లోపు కరెంటు వాడిన వారికి ఉచిత కరెంటు ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అది అమలు కావడం లేదని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్లో గృహ నిర్మాణం కోసం కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఇవ్వాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా టౌన్ ఆఫీసు బేరర్స్ నాదేళ్ల లీలావతి,జి జీవన జ్యోతి, ఏ సక్కుబాయి,జి రాధా,ఎస్ కె చోటమ్మా,కే సుశీల ,డి నాగ లక్ష్మి ,సి యెచ్ హైమావతి, బేబీ, సరోజిని ,అలిమ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం.

● భిన్నత్వంలో ఏకత్వం చాటేవె పండుగలు.

● కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,పూర్వికుల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలు, సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని బూదిదగడ్డ ఏరియా మహంకాళి దేవాలయంలో జగురుతున్న ఆషాఢమాసం బోనాల జాతర సందర్భంగా ఆలయాన్ని సందర్శించి ఆలయంలో జరిగిన చండీ హెూమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కూనంనేనిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కొనసాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని, రాగద్వేశాలు వీడనాడి ప్రతిఒక్కరు భక్తి మార్గంలో నడిస్తే సమాజం ప్రశాతంగా ఉంటుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు మెండుగా పండి ప్రతి ఒక్కరు సంతోషంగా చేసుకునే పండుగను కసికట్టుగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్ కుమార్, నాయకులు పలనాటి ప్రశాంత్, గొనె సురేష్, ప్రధాన అర్చకులు నరేంద్ర భవాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాటర్ ఫిల్టర్ ప్రారంభించిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 28.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఫైల్మాన్ పురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ను దీవీస్ కంపెనీ సౌజన్యంతో గ్రామ ప్రజలకు మంచినీరు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినారు.

ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కనుక లా కిష్టయ్య పైల్వాన్ పురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు మాజీ ఎంపీటీసీ రమేష్ జాంగిర్ మాజీ ఎంపీటీసీ భాగ్యమ్మ ఉప సర్పంచ్ నరేష్ సాయి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు గ్రామ ప్రజలకు మంచినీటి కోసం ఫిల్టర్ ఏర్పాటు చేసిన దివిస్ కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో మండల మరియు జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ నూతి రమేష్ మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి బద్దం సంజీవరెడ్డి పులిపాలుపుల రాములు గౌడ్ గరిసె రవి మాజీ ఎంపీటీసీ సతీష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ బెలిదే నాగేశ్వర్ సేటు చెరుకు శివయ్య గౌడ్. యుగేందర్ రెడ్డి పబ్బు ఉపేందర్ బోస్

# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు సమిష్టిగా కృషిచేయాలి.

- బాధ్యతతో పని చేస్తేనే ప్రజా సమస్యలకు పరిష్కారం.
- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



**కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,**అధికారులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రభుత్వ సేవల పట్ల ప్రజల్లో విశ్వాసం కలుగుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్బులో జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పిచైర్ పర్సన్ కె చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు సమిష్టిగా కృషిచేయాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖా, మున్సిపల్, గ్రామ పంచాయతి శాఖల పారిశుద్ధ్య విభాగాలు, అటవీ శాఖలు కీలకమైనవని ఈ శాఖలు ప్రజాక్షేత్రంలో ఉండేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చడం ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీటి అవసరాలు తీరతాయనే విషయాన్ని పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసికెళ్ళానని, ఈ విషయంలో వెనక్కు తగ్గేదిలేదన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే పరిస్థితులు ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అప్రమథంగా ఉండాలని, పోడు భూముల విషయంలో అటవీశాఖ సంయమనం పాటించాల్సి వుందన్నారు. మున్సిపల్, జిపి శాఖలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని సూచించారు. అనంతరం పాలక మండలి సభ్యులు కూనంనేని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, పలుశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గోలిగూడెం మరియు పులిగిల్ల గ్రామాలలో.దివిస్ కంపెనీ సౌజన్యంతో నూతన వాటర్ ఫిల్టర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 28.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గోలిగూడెం మరియు పులిగిల్ల గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ను దీవీస్ కంపెనీ సౌజన్యంతో గ్రామ ప్రజలకు మంచినీరు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినారు.

ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కనుక లా కిష్టయ్య గోలిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు పులిగిల్ల గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న మరియు పాశం స్వామి కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు గ్రామ ప్రజలకు మంచినీటి కోసం ఫిల్టర్ ఏర్పాటు చేసిన దివిస్ కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో మండల మరియు జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ నూతి రమేష్ మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి బద్దం సంజీవరెడ్డి పులిపాలుపుల రాములు గౌడ్ గరిసె రవి మాజీ ఎంపీటీసీ సతీష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ బెలిదే నాగేశ్వర్ సేటు చెరుకు శివయ్య గౌడ్. యుగేందర్ రెడ్డి పబ్బు ఉపేందర్ బోస్

## మనసున్న మహారాజు సిఐ బండారి కుమార్



**సీ కె న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ఏడ్చెర్లపల్లి పంచాయతీ బొమ్మనపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు వాగులు,వంకలు ఉప్పొంగి గ్రామాన్ని చుట్టుముట్టాయి. దీనితో గ్రామస్తులు నిత్యవసర వస్తువులు తెచ్చుకోవడానికి నానా విధాల అవస్థలను ఎదుర్కొన్నారు. ఆదివారం బొమ్మనపల్లి గ్రామాన్ని సందర్శించిన వాజేడు వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్, హరీష్ గ్రామస్తుల ఇబ్బందులను గమనించి వెంటనే సహాయ చర్యలను మొదలుపెట్టారు. ఈ సహాయక చర్యల్లో భాగంగా గ్రామస్తులకు నిత్యవసర వస్తువులను తమ చేతులతో గ్రామస్తులకు పంచిపెట్టారు. దీనితో గ్రామస్తులు మనసున్న మహారాజు మా సిఐ అని పలువురు ప్రశంసల జల్లు కురిపించారు.

ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్సై హరీష్, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీ, మాజీ సర్పంచ్, ఆదినారాయణ, సత్యనారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# పాలేరు నియోజకవర్గ నిరుద్యోగులకు పొంగులేటి శీనన్న కానుక



- గ్రూప్ 2,3, ఎస్.ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ
- రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంప్

**సికె న్యూస్ ప్రతినిధి, కూసుమంచి :** పాలేరు నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న గ్రామీణ నిరుద్యోగులకు తెలంగాణ రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. రాష్ట్రంలో పోటీపరీక్షలకు అత్యున్నత శిక్షణా సంస్థ రైట్ ఛాయిస్ అకాడమీ సహకారంతో త్వరలో జరగనున్న గ్రూప్2,3 పరీక్షలతో పాటు రాబోయే పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక పేరిట ఉచిత కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మంత్రి విడుదల చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులంతా.. ఈ శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకొని తమ కలల ఉద్యోగాన్ని సాధించేందుకు కృషిచేయాలని పొంగులేటి ఆకాంక్షించారు. గతంలో కూడా తాను ఎంపీగా ఉన్న సమయంలో రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ సహకారంతో ఏర్పాటు చేసిన కోచింగ్ క్యాంప్ లో వందలాదిమంది ఉద్యోగాలు సాధించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీల సహకారంతో పోటీ పరీక్షల శిక్షణతో పాటు, మాక్ టెస్టులు, ఉచిత స్టడీ మెటీరియల్ ను ఈ శిక్షణా శిబిరంలో అందించనున్నట్లు తెలిపారు. పాలేరు నియోజవకర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న వారంతా.. ఆగస్ట్ 9లోపు అభ్యర్థి పేరు, గ్రామం, మండలం వివరాలను 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో పంపాలని మెండెం కిరణ్ కోరారు. వేలకు వేలు ఫీజులు కట్టి కోచింగ్ తీసుకోలేని గ్రామీణ విద్యార్థుల కోసం మంత్రి పొంగులేటి ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోనే.. నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్న మొదటి ప్రజాప్రతినిధి పొంగులేటి శీనన్న కావడం విశేషం.

## చిట్టి రామవరం తండాలో బోనాల జన జాతర.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,**కొత్తగూడెం అర్బన్ ఆషాడ మాసం చివరి ఆదివారం గ్రామ దేవతలైన పోచమ్మ. మైసమ్మ. దుర్గమ్మ, ముత్యాలమ్మ, మహంకాళి, మారెమ్మ. ఏ పేరుతో పిలిచినా అమ్మవార్లు అందరూ ఒక్కటే. ఈ ఆస్వాడ మాసంలో వివాహాలై అత్తవారింటికి వెళ్ళిన ఆడపడుచులు పుట్టింటికి తిరిగి వచ్చే మాసం ఆసాడ మాసం ఈ మాసంలో వర్షాలు విపరీతంగా పడటం వల్ల వ్యవసాయానికి సరైన అనుకూలమైన పరిస్థితులు ఏర్పడడంతో పుట్టింటికి చేరిన ఆడ పిల్లలు తమ తల్లిదండ్రుల అన్నదమ్ముల కుటుంబాలు చల్లగా ఉండాలంటూ వారి వ్యవసాయ పనులు సవ్యంగా సాగాలంటూ దినదిన ప్రవర్త మానంగా వెలగాలంటూ ఆడబిడ్డలు ఆశీర్వదిస్తూ గ్రామ దేవతల కు పుట్టింట్లో బోనం వండి అమ్మవార్ల అర్పిస్తూ తమ గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ధూప దీప నైవేద్యాల తో డప్పు వైద్యాలతో కోలాట నృత్యాలతో అమ్మ వార్లకు అర్పించేదే ఆషాడ మాస భోనం. ఈ పండుగ తెలంగాణ ప్రాంతంలో తొలి ఏకాదశి మొదలు ఆషాడ మాసం చివరి వరకు కొనసాగించే గ్రామోత్సవాలు. ఈ బోనాల జాతర కొనసాగింపు సందర్భంగా. కొత్తగూడెం మండల పరిధిలో గల చిట్టి రామవరం తండా ప్రాంతం లో అత్యంత వైభవోపేతంగా ప్రతి ఇంటి నుండి ఆడ బిడ్డలు కుండలో బోనం వండుకొని పసుపు కుంకుమ లతో పూజించి వేప రెమ్మలు కట్టి పొలిమేరలో బొడ్రాయి ప్రాంతంలోనున్న ముత్యాలమ్మ పోచమ్మ ధూప దీప నైవేద్యా బోనాలు ఆదివారం సమర్పించారు. ఈ బోనాల జాతరలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక కౌన్సిలర్. గిరిజన నేత. సిపిఐ నాయకులు. భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ చిట్టి రామవరం తండా బొడ్రాయి సెంటర్ నుండి బోనాల జాతర ప్రారంభించి ప్రతి గడప నుండి కుటుంబ సమేతంగా బోనాలు తీసు కొచ్చి ముత్యాలమ్మ. పోచమ్మ. అమ్మవారికి ధూప దీప బోనాల నైవేద్యం సమర్పించి గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆడపడుచులంతా ఆత్మీయతతో అమ్మవార్లకు బోనం అప్పజెప్పడం అభినందన నియమని గ్రామమంతా మానవతా హృదయంతో కలిసికట్టుగా ఉండి ఇలాంటి సంబరాలు జరుపుకుంటే ఆరోగ్యాలు కూడా ఎంతో బాగుంటాయని అన్నారు. ఈ బోనాల కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ కౌన్సిలర్ గోబ్రియ నాయక్, లచ్చి రామ్, వసియా, బోడ కృష్ణ, రంగమ్మ, మూడు రమేష్, సక్రం, రాంబాబు, టాకు, జరుపల కృష్ణ, గోవిందు, లక్క, లకావత్ శంకర్, రాంప్రసాద్, మనోజ్, మంగి, బుల్లి, పూర్ణ, సల్కు, తులసి, శ్రీదేవి, లక్ష్మి, కుమారి, విజయ, కావేరి, సరోజ, సునీతతో పాటు గ్రామ ప్రజలు పిల్లాపాపలతో పాటు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ తీసుకువస్తానని వెళ్లిన అమ్మాయి కనబడుట లేదు

**సీకే న్యూస్ చేగుంట జులై 28 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**చేగుంట మండల్ వడియారం గ్రామానికి చెందిన పోతుల మాశ్రీత వయస్సు 23 సంవత్సరాలు తండ్రి శ్రీనివాస్ రెడ్డి 23/7/204 నాడు మధ్యాహ్నం సుమారు 1:30 నిమిషాలకు తన యొక్క సర్టిఫికెట్స్ తీసుకొని వస్తాను అని వారి చిన్నమ్మాయిన రుద్రారం భావన .గ్రామం పసల్వాది కి వెళ్లి వస్తాను అని చెప్పి తిరిగి ఇంటికి రానందున ఆమె గురించి చుట్టుపక్కల వెతికిన కనిపించకపోవడంతో మరియు వారి బంధువుల వద్ద వెతికిన ఎలాంటి ఆచూకీ లభించలేదని మరియు ఆమె యొక్క ఫోన్ నెంబర్ ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది అని ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు



## మూకదాడిలో మరణించిన డిగ్రీ విద్యార్థి అల్లూరి విష్ణు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

- సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలి.
- భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,**భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పాల్వంచ డిగ్రీ కళాశాల విద్యార్థి అల్లూరి విష్ణు, తండ్రి పేరు అల్లూరి రామ్మూర్తి, వయస్సు 20 సంవత్సరాలు, దళిత విద్యార్థి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తుంది, సానుభూతిని తెలియజేస్తుంది. మూకదాడి లో విద్యార్థి మృతికి గల కారణాలపై సమగ్రమైన విచారణ జరిపి భాద్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. పాల్వంచ పట్టణ కేంద్రంలోని ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు తగు పోలీసు వారిచేత మనోవికాసానికి సంబంధిత తరగతులు నిర్వహించాలి, చట్టాల పట్ల అవగాహన కల్పించాలి. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా అభ్యుదయ వాదులుగా తీర్చిదిద్దే విధంగా స్ఫూర్తిని నింపే తరగతులు నిర్వహించాలి. ఇటువంటి ఘటనలు సంభవిస్తే కఠినమైన చట్టాల ప్రమాదాన్ని తెలియజేయాలి. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. చనిపోయిన దళిత విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం సాయం చేయాలి. చేతికందిన కొడుకును కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం బాసటగా నిలవాలి. మంచి వ్యక్తిత్వం గలవాడు, చదువుల్లో బాగా రాణించే విద్యార్థి మరణం ఆ కుటుంబానికి తీవ్ర శోకాన్ని మిగిల్చింది. ఘటనకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అంతిమయాత్రలో పాల్గొని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు, పాల్గొన్న వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్, జిల్లా నాయకులు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు తుమ్మల నరసయ్య కాంస్య విగ్రహాన్ని ఘనంగా శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 28.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాయిగూడెం మరియు ఆరూరు గ్రామ%శీ% లో కీర్తిశేషులు మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య కంస్య విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభోత్సవానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి తుమ్మల నరసయ్య కుటుంబం కాంగ్రెస్ పార్టీకి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కుటుంబము అంటే అది తుమ్మల నరసయ్య కుటుంబం మాత్రమే ఆయన సేవలు పార్టీకే కాకుండా గ్రామంలోని ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా వారు సమయం కేటాయించే వారని ఆయన సేవలను కొనియాడుతూ మాట్లాడినారు. తదనంతరం ఆరూరు ఫంక్షన్ హాల్ లో అక్కడికి వచ్చిన అభిమానులకు గ్రామ ప్రజలకు భోజనం ఏర్పాటు తుమ్మల నరసయ్య సేవ సమితి వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి.రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు చిట్టేడి నరసింహారెడ్డి.తుమ్మల నరసయ్య కుటుంబ మరియు ఆరూరు మండల నాయకులు జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి.
ఆవుల స్వామి కసిరి బోయిన లింగయ్య బండారు నరసింహారెడ్డి సభ అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు.ద

## జూలూరుపాడు సేవాలాల్ సేన మండల అధ్యక్షుడుగా

- బానోత్ లక్ష్మణ్ నాయక్



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాతిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన మండల కమిటీ నియమకం జూలూరుపాడు మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ పాల్గొన్నారు. వారు ఈ కార్యక్రమని ఉద్దేశించి మాట్లాడుతు తేదీ 9-8-2024 శుక్రవారం నాడు హైదరాబాద్ సరూర్నగర్ లో బాబు జాగ్జీవన్ రామ్ భవన్ లో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను ఆయా జిల్లాల కమిటీ నాయకులు మరియు మండల కమిటీ నాయకులు అలాగే అనుబంధ కమిటీ నాయకులు శ్రేయోభిలాషులు, మేధావులు, విద్యావంతులు, మహిళలు కళాకారులు గురువులు జాతి మనుగడ సాధనె లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమసిద్ధమై అధిక సంఖ్యలో పాల్గొని సేవలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభ కరపత్రాలను విడుదల చేశారు 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాల్లో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలి. నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు అలానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల నూతన కమిటీని ప్రకటించడం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్, మండల అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్, రైతు విభాగం మండల అధ్యక్షులు గూగులోతు రవి నాయక్, మండల ప్రధాన కార్యదర్శి లకావత్ వీరన్న నాయక్, భుక్య లకపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నాగులపల్లి గ్రామంలో ఆటో డ్రైవర్ల నిరసన

- రోడ్డు విషమంగా మారిందంటే ఏ ఒక్కరు స్పందించడం లేదు
- గ్రామానికి మనమత్తులు, చేపట్టాల్సిందిగా ఆటో డ్రైవర్ల డిమాండ్





**సి కే న్యూస్ :జులై 27:**షాద్ నగర్ కు కూత వేటు దూరంలో ఉన్న నాగులపల్లి గ్రామం రోడ్డు పూర్తిగా గుంతల మేమయి వరుసగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అయినా కూడా ఏ ఒక్కరూ గ్రామ రోడ్డు మరమ్మతులపై అలాగే నూతనంగా రోడ్డు శంకుస్థాపన చేస్తారా లేదా అనే అంశంపై ఎటువంటి స్పష్టత లేకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆటో డ్రైవర్లు. నాగులపల్లి నుండి షాద్ నగర్ కు వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మయంగా మారి దారిలో వెళ్తుండగా ఏదైనా వాహనం ఎదురైతే బ్యాలెన్స్ అటూ ఇటూ అయి త్రీ చక్రాలుగల ఆటో బోల్తా పడే అవకాశాలు ఉన్నాయని పలుమార్లు నాయకులకు ఉన్నత అధికారులకు విజ్ఞప్తులు చేసిన ఎవరు పట్టించుకోవడం లేదు. కచ్చితంగా ఉన్నతాధికారులు, సంబంధిత నాయకులు స్పందించి తమ గ్రామానికి మనమత్తులు, చేపట్టాల్సిందిగా ఆటో డ్రైవర్ల డిమాండ్....

## బొగత జలపాతానికి పోలీస్ పహారా






**సీ కె న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్**
వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి బొగత జలపాతం లో వరంగల్ జిల్లా ఏనుమాముల మార్కెట్ సుందర నగర్ గ్రామానికి చెందిన బొనగాని జశ్వంత్ ఇటీవల నీట మునిగి మరణించడంతో, బొగత జలపాతం లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో గత ఐదు రోజుల నుండి బొగత జలపాతం సందర్శనం నిలిపివేశారు. అయితే ఆదివారం నుండి బొగత జలపాతం సందర్శన మొదలవడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసేందుకు వాజేడు ఎస్సై హరీష్ తమ సిబ్బందిని పహారాగ ఉంచారు. ఎవరిని కూడా నీటిలో దిగకుండా బొగత జలపాతాన్ని వీక్షించడానికి మాత్రమే అనుమతిని ఇచ్చారు. ఈ క్రమంలో పోలీస్ సిబ్బంది రెస్క్యూ టీం గా మారి ప్రత్యేక దుస్తులలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎవరిని నీటిలో దిగకుండా చూస్తూ తమ విధులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్సై హరీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతిరెడ్డిగూడెంలో ఘనంగా బోనాల పండుగ

- ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలి
- హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి



**సి కే న్యూస్ :జులై 28:** నందిగామ మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.నందిగామ మండలంలోని అంతిరెడ్డి గూడెంలో గ్రామస్తులు ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ఏర్పాటుచేసిన బోనాల పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..బోనాల పండుగ పెద్దగా తెలంగాణ ప్రజలు ఎంతో సంప్రదాయంగా గోప్పగా ఈ ఆషాడ మాసంలో జరుపుకునే పండుగ అని అన్నారు.ఈ పండుగ తమ సంప్రదాయ పద్ధతిలో అక్క చెల్లెల్లు బోనాలు సమర్పిస్తారని తెలిపారు.ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని,దుష్ట శక్తుల నుండి రక్షణ కల్పించాలని అమ్మవారిని ప్రార్థించానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ, మాజీ ఉప సర్పంచ్ మెక్కొంద కుమార్ గౌడ్,దేపల్లి అశోక్ గౌడ్,తుమ్మల జగన్ యాదవ్,తుమ్మల నర్సింలు, ఎంపీటీసీ కుమార స్వామి గౌడ్ ,కిట్టు యాదవ్,అంజి యాదవ్,యువ నాయకుడు శివచారి,అశోక్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్/కూసుమంచి/వైరా:** అనారోగ్య సమస్యతో మరణించిన, చికిత్స పొందుతున్న పార్టీ శ్రేణుల ఇళ్ళకు వెళ్లి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కూసుమంచి మండలం జుజుల్ రావు పేట గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు నాగండ్ల నరసింహారావు, రాజుపేట లో ప్రభాకర్ రెడ్డి సతీమణి మరణించగా వారి మృతదేహాల వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వైరా మండలం లో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పర్యటించారు. రెబ్బవరంలో భాస్కర్ నాయుడు తండ్రి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వల్లాపురం గ్రామంలో వేల్పుల రామారావుకు శస్త్ర చికిత్స జరగగా.. వారి నివాసానికి వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద ఖలీల్ నివాసానికి వెళ్లి.. ఇటీవల ఆయన తల్లి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో..: వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, శ్రీను, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, మంగీలాల్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు శివరామకృష్ణ, జొన్నలగడ్డ రవి, రామ సహాయం మాధవి రెడ్డి, హఫీజుద్దీన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, ఎడవల్లి రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శీలం వీరభద్రం, పుల్లారెడ్డి, రామిరెడ్డి, పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో కొరవడిన నిఘా మూత్రశాలలో మందు బాటిళ్లు ప్రత్యక్షం




**సికే న్యూస్ మిర్యాలగూడ జులై 28 :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో తరచూ వేలాదిమంది ఇన్ పేషెంట్స్ అవుట్ పేషెంట్స్ వస్తూ ఉంటారు కానీ ఆస్పత్రి లోపలికి వెళ్లి చూస్తే పైనపాటారం లోన




లొటారం అన్నట్టు కనిపిస్తూ ఉన్నది పరిస్థితి అందులో ఉన్నటువంటి మూత్రశాలలో వెళ్లి చూస్తే తాగి పడేసిన మందు బాటిళ్లు ఉమ్మివేసిన గుట్కాలు కనిపిస్తూ ఉన్నవి దీనిపై ఆసుపత్రి సిబ్బంది ఎలాంటి నిగా పెట్టకపోవడం గమనార్హం

## జీడీకే-2 ఇంక్లైన్‌లో గాయపడ్డ ఉద్యోగులకు చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ పరామర్శ.



- ఆదివారం గచ్చిబౌలి ఒమేగా ఆసుపత్రి కి వెళ్లిన సీఎం డీ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులకు విజ్ఞప్తి ప్రాణాపాయం లేదని సీఎండీకి తెలిపిన వైద్యులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జులై 28,**రామగుండం-1 ఏరియాలోని జీడీకే-2 ఇంక్లైన్ లో శనివారం రూఫ్ ఫాల్ జరిగిన ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న సింగరేణి ఉద్యోగులు సంపత్, శంకర్, నోయల్ రాజ్‌లను సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ ఆదివారం రాత్రి 8 గంటలకు పరామర్శించారు. మొదటగా సంపత్‌ని కలిసి త్వరలోనే కోలుకుంటావని మనో ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం ఇతర ఉద్యోగులు శంకర్, నోయల్ రాజ్‌ను కలిశారు. వైద్యం అందిస్తున్న డాక్టర్ల బృందంతో మాట్లాడారు. ముగ్గురు ఉద్యోగులకు ప్రాణాపాయం లేదని వారు సీఎండీకి తెలిపారు. ఖర్చుకు వెనకాడకుండా నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన వారికి సూచించారు. ఆ తర్వాత వారి కుటుంబ సభ్యులను కలసి ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని.. త్వరలోనే వారు పూర్తిగా కోలుకుంటారని భరోసా ఇచ్చారు. ముగ్గురు ఉద్యోగులకు అందుతున్న వైద్య సేవలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని డివైసీఎం వో డాక్టర్ బాలకోటయ్యను ఆదేశించారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని అమరవీరుల స్థూపానికి వినతి పత్రం



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని అమరవీరుల స్థూపానికి వినతి పత్రం ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు మరియు ఖమ్మం మంత్రులు పొంగులేటి తుమ్మల కు తెలంగాణ ఉద్యమకారులు విన్నవించారు . ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సంధర్బంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పొందుపరచిన విధంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీల మిద స్పష్టమైన ప్రకటన చేశారు కానీ ఉద్యమకారులకు మీరు ఇచ్చిన హామీలు ముఖ్యంగా 250 చదరపు గజాలు మరియు ఇంటి నిర్మాణం కోరకు 10,00,000/- రూపాయలు హామీలు వచ్చే డిసెంబర్ 9 శ్రీమతి సోనియా గాంధి పుట్టిన రోజు నాటికి పూర్తిస్థాయి అమలలో తెస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు . అదేవిదంగా ఉద్యమకారులకు ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఉద్యమకారులు కోరారు . తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల కష్ట ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకున్న దాఖలాలు లేవు . ప్రభుత్వ పెద్దలే పరోక్షంగా అనేక అవమానలకు గురిచేసింది . కానీ అసెంబ్లీ ఎన్నికలు సంధర్బంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోచూసి మాకు మా జీవితాల మీద ఆశలు చిగురించాయి అని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం లో అయినా ఉద్యమకారులకు గుర్తింపు వస్తుందనే నమ్మకం కలిగిందన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , ఉద్యమకారులు బొమ్మెర రాంమూర్తి , పగడాల నరేందర్ , లింగబోయిన సతీష్ , బచ్చల పద్మచారి , పెళ్లూరి విజయ్ కుమార్ , బోడా వీరన్న , భూక్యా రాంబాబు నాయక్ , భూక్యా శ్రీనివాస్ నాయక్ , ఎస్డి బురాన్ , ఎస్.కె అబ్బాస్ అలి , ఎండీ.ఆసీఫ్ అలి , అవుల నాగేశ్వస్వరావు , చెరుకు పల్లి నాగేశ్వరరావు , పొనుకోల కోటేశ్ యాదవ్ , ఎండీ.వసిం ఖాన్ , బాలిన భాస్కర్ రెడ్డి , వీరబాబు , మహిళా ఉద్యమ కారుణిల జిల్లా అధ్యక్షురాలు రెడ్డిబొయిన వరాలక్ష్మి , అనంత లక్ష్మీ ,నల్ల స్వరూప రాణి , యలమూరి ధన లక్ష్మి , ఝూనా విక్టోరియా , పద్మావతి తదితరులు పాల్గొన్నారు .

## పులకరించి నారి లా..

- పొలానికి వచ్చి మంత్రి పొంగులేటి పలకరించడంతో ఆనందం వ్యక్తం చేసిన మహిళా కూలీలు



**కూసుమంచి సికె న్యూస్ :** "ఏం అక్కా ఎలా ఉన్నారు. ఓ.. చెల్లే.. పనులు ఎలా జరుగుతున్నాయి. ఏం రకం విత్తనాలు వేశారు.." అంటూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇలా మహిళా కూలీలను ఆత్మీయంగా పలకరించి.. ఆనందింపజేశారు. ఆదివారం తురకగూడెం పర్యటన ముగించుకొని తిరిగి వస్తుండగా రోడ్డు వెంట ఓ పొలంలో నాటు వేస్తున్న కూలీలను చూసి .. తన వాహనాన్ని ఆపుజేయించారు. వారి వద్దకు వెళ్లి.. యోగ క్షేమాలు తెలుసుకున్నారు. మహిళా రైతు అర్వపల్లి పద్మ, ఇతర మహిళా కూలీలతో మాట్లాడి.. స్థానికంగా సాగు వివరాలను ఆరా తీశారు. పిల్లలు ఏం చదువుతున్నారు.. అంతా బాగే కదా.. అంటూ ఆప్యాయంగా మాట్లాడారు. దీంతో వారంతా కరచలనాలు చేసి.. శీనన్నా.. అంతా బాగున్నాం అన్న.. చాలా సంతోషం అన్నా అంటూ.. ఆనందంతో ఆ నారీమణులు పులకరించారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో దొంగలు హల్ చల్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఆత్మకూరు మండల కేంద్రంలో రోడ్డు పక్కన ఉన్న షేక్ అజిజ్ ఇంట్లో జొరబడి తాళం పగలగొట్టి వస్తువులను ఇంట్లో ఏమి దొరకకపోవడం వలన వస్తువులను చిందరవందరగా వేసి అదేవిధంగా రోడ్డు పక్కన ఉన్న అఫ్జల్ కిరాణం షాప్ లో వెనుక వైపు నుండి చొరబడి దొంగతనానికి ప్రయత్నించగా ఏమి దొరకకపోవడం వలన ఇదేవిధంగా రోడ్డు ప్రక్కన బైక్ మెకానిక్ శంకర్ షాపు ముందు హ్యాండిల్ లాకు వేసి ఉన్న బైకును పల్సర్ బైక్ ను ఇనుప రాడ్ తో హ్యాండిల్ లాకు తీసి పల్సర్ బైక్ ను తీసుకొని పారిపోయారు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం వలన ఎస్ఐ గారు వచ్చి ఇల్లు కిరాణం షాపు పల్సర్ బైక్ చోరీ జరిగిన ఏరియాను దర్యాప్తు చేసి దొంగలను అతి త్వరలోనే పట్టుకుంటామని తెలియజేశారు సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా వివరాలను సేకరించారు టాస్క్ ఫోర్స్ బృందం కూడా ఎంక్వైరీ చేశారు అదేవిధంగా ఇంటిముందు బైకులను పార్కు చేసిన ఎడల వాటికి చైన్ లాకులు వేసి భద్రపరుచుకోవాలని ఆత్మకూర్ ఎస్సై గారు తెలియజేసినారు

# పల్లెల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



సికె న్యూస్ ప్రతినిధి,కూసుమంచి: పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. తొలుత పాలేరులో సైడ్ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా వరకు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పల్లెల్లో మురుగునీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. ఇందుకోసం సీసీ, బీటీ రోడ్ల వెంట, వీధుల్లో పూర్తిస్థాయిలో డ్రైనేజీలు నిర్మిస్తామని అన్నారు. పారిశుద్ధ్య సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, తమది మాటల ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపుతున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని ప్రకటించారు.

37 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేటు హాస్పిటళ్ళలో చికిత్స చేయించుకున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు 37 మందికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు లోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. తద్వారా మొత్తం రూ. 8,16,500 లబ్ధి చేకూరింది.

ఈ కార్యక్రమాల్లో కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, మంగీలాల్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, జొన్నలగడ్డ రవి, రామ సహాయం మాధవి రెడ్డి, హఫీజుద్దీన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, యడవల్లి రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శీలం వీరభద్రం, పుల్లారెడ్డి, రామిరెడ్డి, పెండ్ర అంజయ్య, జీవన్ రెడ్డి, రమేష్ రెడ్డి , మామిడి వెంకన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.

## కనకవీడు లో వైసీపీ కార్యకర్త గుండె పోటు తో మరణించిన జై న్ పోగ్ సత్యరాజుకు నివాళి అర్పించిన....

- ఎమ్మిగనూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి బుట్ట రేణుక.



నందవరం మండలం సికె న్యూస్ ప్రతినిధి,నందవరం మండల పరిధిలోని కనకవీడు గ్రామానికి చెందిన వైస్సార్సీపీ కార్యకర్త జైన్ పోగు సత్యరాజు ఆదివారం రోజు ఉదయం గుండెపోటుతో అకాలమరణం చెందిన విషయాన్ని తెలుకొన్న వైఎస్సార్ సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక కనకవీడు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి జైన్ పోగు సత్యరాజు పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని భరోసానిచ్చారు.

ఈ కార్యక్రమంలో బుట్టా శివనీలకంఠ , బుట్టా ప్రత్రూల్ , వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి , వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్ ,మాజీ ఎల్.ఎల్.సి డైరెక్టర్ గడ్డం లక్ష్మీనారాయణ రెడ్డి ,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వీరుపాక్షి రెడ్డి, పెద్ద ఈరన్న,గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వై.యస్ ఆర్ సీపీ ఎమ్మిగనూరు మండల సోషల్ మీడియా కన్వీనర్ కుమార్తె సాయిప్రియ జన్మదిన వేడుకలు..



ఎమ్మిగనూరు టౌన్, సికె న్యూస్ ప్రతినిధి,ఎమ్మిగనూరు పట్టణం లోని స్థానిక వైసిపి కార్యాలయం నందు వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా మండల కన్వీనర్ కే.రవికుమార్ కుమార్తె కే.సాయి ప్రియ జన్మదిన వేడుకలను ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి ఎమ్మిగనూరు నియోజవర్గ ఇన్చార్జి బుట్టా రేణుక, యువ నాయకులు బుట్టా ప్రతుల్ లో సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,సోషల్ మీడియా సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కార్యకర్త దహన సంస్కారాలకు ఆర్థిక సాయం.. తెలుగుదేశం పార్టీ కమిటి సభ్యులు



ఎమ్మిగనూరు టౌన్,సికె న్యూస్ ప్రతినిధి,ఎమ్మిగనూరు శాసన సభ్యులు బి.వి జయ నాగేశ్వర రెడ్డి, గోనేగండ్ల మండల కమిటీ ఆదేశాల మేరకు తిప్పనూరు తెలుగుదేశం పార్టీ కమిటి సభ్యులు తమ పార్టీ కార్యకర్త కె ఎస్ ఎస్ సభ్యుడైన మంగలి గోపాల్ (47) గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధ పడుతూ నిన్న రాత్రి స్వర్గస్తులైనారు. శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ కమిటి సభ్యులు పరామర్శించి దహన సంస్కారాల ఖర్చులకు గాను 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ మంగలి గోపాల్ మరణం చాలా బాధాకరం అని,తెలుగుదేశం పార్టీ తమ కార్యకర్తలను ఎన్నటికీ మర్చిపోదనీ, మన ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి దస్తగిరి,మద్దిలేటి, ఏలీయా,నరసింహులు, గ్రామ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సీపీ నాయకుడు పల్లెన్నా ను పరామర్శించిన....

ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జి బుట్టా రేణుక



నందవరం మండలం సికె న్యూస్ ప్రతినిధి,నందవరం మండల పరిధిలోని సోమలగూడూరు గ్రామానికి చెందిన వైస్సార్సీపీ కార్యకర్త పల్లెన్న కుటుంబాన్నీ పరామర్శించిన వైఎస్సార్ సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక.

సోమలగూడూరులోని పల్లన్న వారు స్వగృహానికి వెళ్లి ఆయన చిత్ర పటానికి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని భరోసానిచ్చారు.

ఈ కార్యక్రమంలో బుట్టా శివనీలకంఠ , బుట్టా ప్రత్రూల్ , వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి , వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్ ,మాజీ ఎల్.ఎల్.సి డైరెక్టర్ గడ్డం లక్ష్మీనారాయణ రెడ్డి ,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వీరుపాక్షి రెడ్డి ,వెంకటేశ్వర్ రెడ్డి ,రాఘవేందర్ రెడ్డి ,చిరు చైతన్య రెడ్డి , గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి యొక్క శాంతి కల్యాణ మహోత్సవం



హనుమంతునిపాడు సికె న్యూస్ ప్రతినిధి,హాజీపురం గ్రామం నందు వెలసినటువంటి శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానం నందు స్వామి వారి యొక్క శాంతి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగినది ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నపల్లి బ్రహ్మానందం మరియు కనిగిరి మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు పిసిపల్లి మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు పాల్గొన్నారు అనంతరం ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాస్ ఆచారి మాట్లాడుతూ మండల నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈకమిటీలో గౌరవాధ్యక్షులు పోతురాజు వీర బ్రహ్మాచారి,అధ్యక్షులు ఆకుమల నాగ బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు తెడ్డుపాటి నాగ బ్రహ్మాచారి , ప్రధాన కార్యదర్శి సోడా శివ బ్రహ్మాచారి , కోశాధికారి రామగిరి నాగ బ్రహ్మాచారి , గౌరవ సలహాదారు సోడా మేఘనాధచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖరచారి, బంగారు బ్రహ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ప్రకృతి పరిరక్షణతోనే మానవ మనుగడ :గుడ్ హెల్ప్ చైర్మన్ ప్రవీణ్ కుమార్




కనిగిరి టౌన్ సికె న్యూస్ ప్రతినిధి,ప్రకృతి పరిరక్షణతోనే మానవ మనుగడ అని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మండ్రు ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవంను పురస్కరించుకొని ఆదివారం కనిగిరి పట్టణంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలు జీవనం కొనసాగించాల్సింది ఈ భూమ్మీదేనని భూమి ఆరోగ్యమే వాళ్ల భవిష్యత్తుకు ఆధారమని అన్నారు. భూమిపై ఉండే నేల, నీరు, గాలి, ఖనిజాలు, అడవి, జంతువులు అన్నీ ప్రకృతి సంపదేనని వీటిలో ఏది నాశనం చేసినా భూమి మీద మనిషి మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని చెట్లు ఉంటే మనిషి మనుగడ ముందుకు సాగుతుందని ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. జీవన శైలిలో మార్పుల వల్ల వాతావరణం మీద ప్రత్యక్షంగా ప్రభావం ఉంటుందని ప్లాస్టిక్ వాడకం మానేసి వాటికి బదులుగా బట్ట సంచుల్ని వాడాలని అన్నారు. విరివిగా మొక్కలు నాటాలని అవి మనకు ఆహారము,ఆక్సిజన్ అందిస్తాయని శక్తిని ఆదా చేసి కాలుష్యాన్ని నివారించి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంలో సహాయపడతాయని అన్నారు. కార్యక్రమంలో మణికంఠ, ప్రిన్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కె జి బి వి స్కూల్ ను విజిట్ చేసిన టిడిపి మండల కమిటీ నాయకులు.



ఎమ్మిగనూరు, టౌన్, సికె న్యూస్ ప్రతినిధి,ఎమ్మిగనూరు శాసనసభ్యులు బివి నాగేశ్వర రెడ్డి ఆదేశాలతో ఎమ్మిగనూరు పట్టణం లోని స్థానిక కస్తూరిబా బాలికల విద్యాలయమును ఎమ్మిగనూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించి విద్యార్థినిల సమస్యలను తెలుసుకొని ఎస్ఓ కవిత ,ఉపాద్యాయురాళ్లు , వంట ఏజెన్సీ వారిచే మాట్లాడారు .భవిష్యత్తులో విద్యార్థినిలకు ఆహార కొరత సమస్య, ఇతర సమస్యలు రాకుండా పిల్లలకు సరైన సౌకర్యాలు కల్పించాలని, పిల్లలకు ఆహారము సరైన సమయం లో పెట్టాలని సూచించారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకురావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జున, అయ్యప్ప, నాగరాజు, రాఘవేంద్ర, విజయ్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు

## నేడు ఎమ్మిగనూరు సెబ్ పోలీస్ స్టేషన్ నందు 7 వాహనాలు వేలం...

ఎమ్మిగనూరు సెబ్ సీఐ పి. భార్గవరెడ్డి.



ఎమ్మిగనూరు టౌన్, సికె న్యూస్ ప్రతినిధి,ఎమ్మిగనూరు సెబ్ పోలీస్ స్టేషన్ నందు వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన 7 వాహనాలు జూలై 29వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల కు ఎమ్మిగనూరు సెబ్ పోలీస్ స్టేషన్ వద్ద కర్నూలు ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించబడుననీ ఎమ్మిగనూరు సెబ్ సీఐ పి. భార్గవరెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ఈ వేలం నందు పాల్గొన దలిచినవారు 29వ తేదీన ఆధార్ కార్డు, పాన్ కార్డు కాపీలతో ఎమ్మిగనూరు సెబ్ పోలీస్ స్టేషన్ వద్ద హాజరుగా ఉండి వాహనం యొక్క అప్ సెట్ ప్రైస్ నందు 10 శాతం అమౌంట్ డిపాజిట్ చేసి, టోకెన్స్ పొంది వేలంపాటలో పాల్గొన వలెననీ, వేలం పాటలో వాహనాలను పొందిన వారు వెంటనే ప్రభుత్వానికి సదరు వేలం పాట అమౌంట్ ను, జీఎస్టీ ను చలనా రూపంలో చెల్లించి వాహనం పొందవలెననీ ఎమ్మిగనూరు సెబ్ సీఐ పి. భార్గవరెడ్డి తెలిపారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## వాడేసిన మెడిసిన్ కవర్లు పారేయకండి.. ఇలా వాడితే

# మీ కిచెన్ మెరుస్తుంది... చూస్తే వావ్ అనాల్సిందే...!

మాడిపోయిన వంటపాత్రలను శుభ్రం చేయడానికి ఇబ్బందులు పడాల్సిందే. ఇందుకోసం చాలా మంది సబ్బును వాడుతుంటారు. మరికొందరు దీన్ని శుభ్రం చేసుందుకు బూడిదను కూడా ఉపయోగిస్తారు. అయినప్పటిలా వంటపాత్రలకు మునుపటి మెరుపు తీసుకురాలేకపోతారు. అలాంటప్పుడు ఈ వంటగది చిట్కాలు మీకు సహాయపడతాయి. వాడేసిన మెడిసిన్ కవర్లు పారేయకండి.. ఇలా వాడితే మీ కిచెన్ మెరుస్తుంది.. చూస్తే వావ్ అనాల్సిందే..!

వంటగదిలో అనేక రకాల పాత్రలు ఉపయోగిస్తుంటారు. కళాయి, పెద్ద పెద్ద గిన్నెలు ఇలా అనే ఆయా వంటల కోసం అనేక రకాల పాత్రలను వాడుతుంటాం.. ఇక వంట చేసే క్రమంలో పాత్రలు మాడిపోవడం సహజంగానే జరుగుతూ ఉంటుంది. పాత్రలు మాడిపోవడం వల్ల నల్లగా మారుతుంటాయి. మాడిపోయిన వంటపాత్రలను శుభ్రం చేయడానికి ఇబ్బందులు పడాల్సిందే. ఇందుకోసం చాలా మంది సబ్బును వాడుతుంటారు. మరికొందరు దీన్ని శుభ్రం చేసుందుకు బూడిదను కూడా ఉపయోగిస్తారు. అయినప్పటిలా వంటపాత్రలకు మునుపటి మెరుపు తీసుకురాలేకపోతారు. అలాంటప్పుడు ఈ వంటగది చిట్కాలు మీకు సహాయపడతాయి.

మీ వంటింట్లో మాడగొట్టిన వంటపాత్రలను తిరిగి కొత్తవిగా చూడాలనుకుంటే ఈ టిప్స్ మీకు సహాయపడతాయి. ఇందుకోసం మీరు మీ ఇంట్లో ఉన్న ఖాళీ మందు పన్నీలు అంటే వాడేసిన మందు బిళ్లల అట్టలు .. ఇవి ఉంటే చాలు. వాడేసిన మందుల పన్నీలను పరేయకుండా నిల్వ చేసుకుంటే సరిపోతుంది. ఎందుకంటే ఖాళీ మెడిసిన్ రేపర్లు మీ వంటగది పనిని సులభతరం చేస్తాయి. వంట చేస్తుండగా మాడిపోయిన కడాయి, పాన్ మునుపటిలా మెరవాలంటే.. ముందుగా దానిపై ఉప్పు, లేదా తినే సోడా వేయండి.. ఇప్పుడు దానిపై కొద్దిగా వేడినీరు పోయాలి. ఇప్పుడు మెడిసిన్ రేపర్ సహాయంతో 2 నుంచి -4 నిమిషాలు రుద్దండి. ఈ ట్రిక్ వాడకంతో మీ వంటింట్లోని తవా, లేదంటే పాన్ మునుపెన్నడూ లేని విధంగా మెరుస్తుంది.

అలాగే, కత్తెరకు పదును పెట్టండి.. మొండిబారిన కత్తెర అంచులకు పదును పెట్టేందుకు కూడా మెడిసిన్ కవర్ ఉపయోగపడుతుంది. ఇంట్లో ఉపయోగించే కత్తెర అంచు మెడిసిన్ కవర్ సహాయంతో పదును పెట్టవచ్చు. ఇందుకోసం ముందుగా ఒక రేపర్ తీసుకోవాలి. అదే మొండిబారిన కత్తెరతో చిన్న చిన్న ముక్కలుగా కట్ చేస్తూ ఉండాలి. దీన్ని కనీసం రెండు నుండి మూడు నిమిషాల పాటు చేస్తూ ఉంటే..కత్తెర అంచు చాలా పదునుగా మారుతుంది...

మీరు మిక్సర్ గ్రైండర్ బ్లేడ్‌లను మెడిసిన్ రేపర్‌తో పదును పెట్టవచ్చు. దీని కోసం ముందుగా కత్తెరతో మెడిసిన్ రేపర్ చిన్న ముక్కలను కత్తిరించుకోవాలి. ఆ తర్వాత ముక్కలన్నీ ఒక మిక్సీ జార్‌లో వేసి రెండు నిమిషాలపాటు తిప్పాలి. ఈ ట్రిక్ సహాయంతో, మిక్సర్ బ్లేడ్ అంచు పదునుగా మారుతుంది....

# పురుషుల్లో సంతాన భాగ్యానికి అవరోధాలు ఇవి..!

### జీవనశైలి, ఆహార అలవాట్ల ప్రభావం కీలకం

### రోజువారీ వ్యాయామం చేయడం వల్ల మంచి ఫలితం

### ఒత్తిడి, అధిక, తక్కువ బరువు లేకుండా చూసుకోవాలి



కొత్తగా పెళ్లయిన వారు, పిల్లల కోసం ప్లాన్ చేసుకుంటున్న వారు తమ లైంగిక ఆరోగ్యం గురించి ముందుగా సమగ్రంగా తెలుసుకోవడం మంచిది. గతంతో పోలిస్తే సంతాన సాఫల్యత సామర్థ్యం గణనీయంగా తగ్గుతూ వస్తోంది. కొందరికి పెళ్లయిన వెంటనే సంతానం కలుగుతుంటే, కొందరు ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. దీనికి ఎన్నో కారణాలు ఉండి ఉండొచ్చు. ముఖ్యంగా నేటి జీవనశైలి, ఆహారం అలవాట్లు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. పురుషుల్లో సంతాన భాగ్యానికి అడ్డు పడుతున్న అంశాల గురించి ఇక్కడ చూద్దాం.

**ఆరోగ్యకరమైన జీవనశైలి**

పురుషుల్లో వీర్యకణాలు ఆరోగ్యంగా, చురుగ్గా ఉన్నప్పుడే సంతాన సాఫల్యత అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. వీర్యం నాణ్యతపై జీవనశైలి ప్రభావం ఉంటుంది. అందుకని పోషకాహారం, సమతులాహారం, తగినంత నీరు తీసుకోవాలి. మద్యపానం, పొగతాగడం, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.

**ఒత్తిడి:** తీవ్ర ఒత్తిడి కూడా సంతానానికి అడ్డుగోడగా వ్యవహరిస్తుంది. హార్మోన్ల ఉత్పత్తి, వీర్య ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వ్యాయామం, మెడిటేషన్, యోగా ద్వారా ఒత్తిడిని తొలగించుకోవచ్చు. మనసుకు ఉల్లాసాన్నిచ్చే వ్యాపకాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**బరువు**

శరీర బరువు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అధిక బరువు, అదే సమయంలో తక్కువ బరువు ఉండకూడదు. ఈ విషయంలో న్యూట్రిషనిస్ట్ సలహా తీసుకోవడం మంచిది.

**కాలుష్యం**

పర్యావరణ కాలుష్య ప్రభావం కూడా సంతాన సాఫల్యతపై ఉంటుంది. అధిక వేడికి ఎక్కువ సమయం పాటు గురికాకుండా చూసుకోవాలి. పురుగు మందులు, మెటల్స్ ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి. గాలి కాలుష్యం ప్రభావం తగ్గించుకునేందుకు అధిక రక్షణనిచ్చే ఫేస్ మాస్క్ వాడాలి.


**వ్యాయామాలు:** క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడం వల్ల జీవక్రియలు మెరుగ్గా ఉంటాయి. లైంగిక సామర్థ్యం కూడా పెరుగుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోవడమే కాకుండా, వ్యాధి నిరోధక శక్తి బలపడుతుంది. ఇది కూడా సంతాన సాఫల్యతను మెరుగుపరుస్తుంది. దీనికితోడు వైద్యుల దగ్గరకు వెళ్లి ఏవైనా అవరోధాలు ఉన్నాయేమో నిర్ధారించుకోవాలి.

# మధ్యాహ్నం తిన్న వెంటనే నిద్ర వస్తోందా..? ఇలా చేస్తే చాలు!

### ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు

### తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలి

### హెవీగా తినకుండా, పీచుకు ప్రాధాన్యం ఇవ్వాలి



ఉదయం టిఫిన్ చేసిన తర్వాత ఉద్యోగ, వృత్తి, వ్యాపార జీవితం మొదలవుతుంది. మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత నుంచి కడుపులో ఆకలి అనిపిస్తుంటుంది. దీంతో లంచ్ చేసే సమయం కోసం మనసు ఎదురు చూస్తుంటుంది. తీరా లంచ్ సమయం రాగానే కడుపునిండా తినేస్తాం. ఇక ఆ తర్వాత నుంచి నిద్ర పాట్లు మొదలవుతుంటాయి. కళ్లు మూతలు పడుతుంటాయి. సాధారణంగా ఎక్కువ మందికి ఇలాంటి అనుభవమే ఎదురవుతుంటుంది. అలా కొంత సమయం పాటు నిద్ర వేధిస్తుంటుంది.

తిన్న తర్వాత తిరిగి ఉత్సాహంగా పనిచేసుకునేట్టు ఉండాలి కానీ, ఈ నిద్ర గొడవ ఏంటిరా బాబూ? అని బాధపడే వారుంటారు. తిన్న తర్వాత నిద్ర వస్తుంటే దీన్ని పోస్ట్ ప్రాండియల్ సోమ్నోలెన్స్ అంటారు. అంటే ఫుడ్ కోమాగా దీన్ని చెబుతారు. ఎందుకని ఇది వస్తుంటుంది? దీనికి కారణాన్ని పరిశీలిస్తే శరీరం తిన్న తర్వాత మరింత సెరటోనిన్ ను ఉత్పత్తి చేస్తున్నట్టు పరిశోధనల్లో తేలింది. సెరటోనిన్ అనేది న్యూరోట్రాన్స్ మీటర్. నిద్ర, మూడ్ ను ఇది ప్రభావితం చేస్తుంటుంది. తిన్న తర్వాత ఇలా నిద్ర రావడం అన్నది అనారోగ్యం ఏమీ కాదు. కాకపోతే తిన్న తర్వాత పని చేయాల్సి ఉంటే పెద్ద అడ్డంకిగా మారుతుంది. దీన్ని అధిగమించేందుకు కొన్ని మార్గాలు ఉన్నాయి.

**పరిమాణం**

లంచ్ లో భాగంగా తీసుకునే ఆహార పరిమాణంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా హెవీగా (అధికంగా) తినకూడదు. సరిపడానే తినాలి. కొంత వెలితిగా తింటే మరీ మంచిది. పనిచేస్తూ అస్సలే తినొద్దు. దీనివల్ల ఎంత తింటున్నామన్నది పట్టింపు ఉండదు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ ను మిస్ చేసుకోవద్దు. ఉదయం ఏమీ తినకపోయినా, మధ్యాహ్నం ఎక్కువగా తినాల్సి వస్తుంది. దాంతో నిద్ర ముంచెత్తుతుంది.

**మెనూ**

ఆహారంలో భాగంగా ఏమి తింటున్నామనేది కూడా ముఖ్యమే. ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ తో పోలిస్తే ఫ్యాట్ ఎక్కువగా ఉంటే దాన్ని జీర్ణం చేసుకోవడానికి శ్రమ పడాల్సి వస్తుంది. కనుక లంచ్ లో భాగంగా అధిక కొవ్వుతో ఉండే వాటికి దూరంగా ఉండాలి. ఇక అధిక కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారంతోనూ ఇదే సమస్య ఎదురవుతుంది. కనుక పీచుతో కూడిన సమతులాహారం, పండ్లు, కూరగాయలతో కలిపి తీసుకోవాలి.

ముడి ధాన్యాలు మంచివి. పీచుతో ఉన్న వాటి వల్ల తిన్న వెంటనే రక్తంలోకి గ్లూకోజ్ ఒకేసారి విడుదల కాదు. లంచ్ లో భాగంగా షుగర్ తో కూడిన డ్రింక్స్ ను తాగొద్దు. వాటివల్ల కూడా రక్తంలో గ్లూకోజ్ పెరిగిపోతుంది. లంచ్ కు ముందు ఆల్కహాల్ ను సైతం తీసుకోవద్దన్నది నిపుణుల సూచన. లంచ్ ను ఎప్పుడూ బయట తినడం కాకుండా, ఇంటి ఆహారాన్నే తీసుకోవాలి.

**రాత్రి నిద్ర**

ఇక రాత్రి మంచి నిద్రపోయేలా జీవన చర్యల్లో మార్పు చేసుకుంటే, అప్పుడు కూడా మధ్యాహ్నం తిన్న తర్వాత నిద్ర వచ్చే సమస్య కనిపించదు. రాత్రి నిద్ర మంచిగా పోవడం వల్ల హార్మోన్ల విడుదల చక్కగా ఉంటుంది. జీవక్రియలు చురుగ్గా మారతాయి. దాంతో మధ్యాహ్నం నిద్ర సమస్య ఉండదు. నిద్ర లేమి వల్ల శరీరంలో గ్రెలిన్ పెరిగిపోతుంది. ఈ హార్మోన్ మెదడుకి బాగా ఆకలితో ఉన్నట్టు సంకేతాలు పంపిస్తుంది.

**మధుమేహం ఉన్నా అంతే..**

ఇక తిన్న వెంటనే నిద్ర కుమ్మేస్తుంటే, ఆహారంలో మార్పులు చేసుకున్న తర్వాత కూడా ఇందులో మార్పు లేకపోతే.. అప్పుడు మధుమేహం ఉందేమో ఓసారి పరీక్షలు చేయించుకోవాలి.



డిజైనర్ డ్రెస్‌లో కరిష్మా తన్నా అబ్బురపరిచే క్లిక్‌లు

# వాళ్లిద్దరిలా ఐశ్వర్యారాయ్ ఎందుకు చేయలేకపోతుంది?



**హైదరాబాద్ పెన్ పవర్:** హీరోయిన్ గా ఓ స్థాయికి చేరిన తర్వాత వాళ్లంతా లేడీ ఓరియేంటెడ్ చిత్రాలపై ఆసక్తి చూపించి సక్సెస్ దిశగా అడుగులేస్తుంటారు. లేడీ సూపర్ స్టార్ నయనతార..జ్యోతిక...అనుష్క లాంటి వాళ్లు ఇప్పుడలాగే కెరీర్ సాగిస్తున్నారు. ఇంకాస్త ముందుకెళ్తే బాలీవుడ్ నుంచి రాణీముఖర్జీ...విద్యాబాలన్..కరీనా కపూర్ లాంటి సీనియర్లు అదే పంథాలో కెరీర్ సాగిస్తున్నారు. ఇక నవతరం భామల విషయానికి వస్తే అలియాభట్...రష్మిక మందన్నా.. దీపికాపదుకొణే..కత్రినా కైఫ్ లు కూడా హీరోయిన్లగా నటిస్తూనే అప్పుడప్పుడు ఉమెన్ సెంట్రిక్ చిత్రాలు చేస్తున్నారు. రాణీముఖర్జీ.. విద్యాబాలన్ లాంటి సీనియర్ నాయికలైతే లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లో తమకంటూ ఓ ఇమేజ్ ని సంపాదించుకున్నారు. వీలైనంత వరకూ అలాంటి కంటెంట్ ఉన్న చిత్రాల్లో నేటించడానికే ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. మరోవైపు ఫ్యామిలీకి కావాల్సినంత సమయాన్ని కేటాయిస్తూనే ప్రోఫెషనల్ గా బిజీగా ఉంటున్నారు.

కానీ వీళ్లిద్దరిలో ఐశ్వర్యారాయ్ సెకెండ్ ఇన్నింగ్స్ మాత్రం సాగలేదనే చెప్పాలి. ఒకప్పుడు హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగినా సెకెండ్ ఇన్నింగ్స్ లో అంతటి ఛరిష్మాతో దూసుకుపోలేదు అని చాలా కాలంగా ఓ విమర్శ వినిపిస్తూనే ఉంది.

కానీ ఈ చిత్రం పెద్ద సక్సెస్ కాలేదు. ఆ తర్వాత మళ్లీ ఐశ్వర్య పేరు వినిపించింది అంటే అది కేవలం పొన్నియన్ సెల్వన్ తోనే. మణిరత్నం బ్రాండ్ తోనే అది సాధ్యమైంది. ఆ రకంగా చూస్తే ఐశ్వర్యా రాయ్ లేడీ ఓరియేంటెడ్ చిత్రాల పరంగా పూర్తిగా వెనుకబడే ఉంది. సీరియస్ గా ఆమె ఆ తరహా ప్రయత్నాలు కూడా చేసినట్లు ఎక్కడా కనిపించలేదు.

లేడీ ఓరియేంటెడ్ చిత్రాల ద్వారా ప్రత్యేకమైన ఇమేజ్ దక్కుతుంది. బాక్సాఫీస్ వద్ద సోలో నాయికగా సత్తా చాటడానికి అవకాశం ఉన్న ఒకే మార్గం అది. కోట్లాది మంది అభిమానులు..భారీ ఎత్తున ఫ్యాన్ బేస్ ఉన్నాఐశ్వర్య ఆ క్రేజ్ ని ఎన్ క్యాష్ చేసుకోవడంలో పూర్తిగా విఫలమైంది. ఇప్పటికే ఆమె శరీరంలో వస్తోన్న కొన్ని రకాల మార్పులతో తీవ్ర విమర్శలు కూడా ఎదుర్కుంటుంది. ప్రస్తుతం ఆమె వయసు 50. ప్రయోగాలు చేసే ఏజ్ కూడా కాదు. మళ్లీ 25 ఏళ్ల క్రితం నాటి ఐశ్వర్యని చూపించడం అంటే సవాల్ తో కూడుకున్నదే.



# సామ్ బ్రేక్.. ఎంత ఆదాయం పోతుందో తెలుసా?



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి తెలియనివారు ఎవరూ ఉండరేమో. ఆమె దాదాపు దశాబ్దానికి పైగా సినిమాలు చేస్తూ, దక్షిణాది ప్రజలను అలరిస్తూ వస్తున్నారు. ఆమెకు రోజు రోజుకీ క్రేజ్ పెరుగుతుందే కానీ, తగ్గుతున్నది లేదు. ముఖ్యంగా, ది ఫ్యామిలీ మ్యాన్ వెబ్‌సిరీస్‌లో తన నటనతో జాతీయ దృష్టిని ఆకర్షించినప్పటి నుండి సమంత క్రేజ్ రోజు రోజుకీ పెరిగిపోతోంది.అయితే, ఆమె తన అనారోగ్య కారణాల వల్ల సంవత్సరం పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. చాలా మంది దర్శక నిర్మాతలు ఆమెతో సినిమాలు చేయాలని ఉత్సాహం చూపిస్తున్నా కూడా ఆమె మాత్రం సినిమాలు చేయడానికి అస్సలు సముఖతగా లేరు. ఆమె తన ఆరోగ్యం పూర్తిగా సెట్ అయ్యే వరకు మళ్లీ ఎలాంటి సినిమా చేయాలని అనుకోవడం లేదు. అయితే, ఈ బ్రేక్ కి ముందు సమంత తన పారితోషకం పెంచేసింది. ఫ్యామిలీ మ్యాన్ 2 తర్వాత ఆమె తన రెమ్యూనరేషన్ ని రూ.10 కోట్లకు పెంచేసింది. ఆమె చివరగా ఖుషీ, సిటాడెల్ ల కోసం రూ.5 కోట్లు తీసుకుంది. అయితే, తాను ప్రస్తుతం సంవత్సరం పాటు బ్రేక్ తీసుకోవడంతో దాదాపు సమంత రూ30కోట్లు నష్టపోవాల్సి రావడం గమనార్హం. చేతిలో ఉన్న సినిమాలను వదులుకోవడంతో పాటు, ఆమె చేతిలో ఉన్న బ్రాండ్స్ కి కూడా దూరంగా ఉండే అవకాశం ఉంది. దీంతో, సమంత కేవలం ఒక్క సంవత్సరం గ్యాప్ తీసుకోవడం వల్ల రూ.30కోట్ల నష్టం వాటిల్లుతోందని తెలిసి ఫ్యాన్స్ షాకౌతున్నారు, అయితే, ఆమె ఆరోగ్యం కంటే, ఈ డబ్బు ఎక్కువ కాదు అని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా, సమంత మూవీలకు బ్రేక్ ఇచ్చినా, ఆమె క్రేజ్ మాత్రం బాగా పెరిగింది. ఓర్మాక్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో సమంత ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఆమె అగ్ర తారలను వెనక్కి నెట్టి, మొదటి స్థానంలోకి చేరడం విశేషం. దేశంలోని స్టార్ల టాప్ ర్యాంకింగ్స్ ఇక్కడ ఉన్నాయి. వరుసగా సమంత (1) అలియా భట్ (2), దీపికా పదుకొణె (3), నయనతార (4), కాజల్ అగర్వాల్ (5) ఉన్నారు. టాప్ 10 జాబితాలో త్రిష (6), కత్రినా కైఫ్ (7), కియారా అద్వానీ (8), కీర్తి సురేష్ (9), రష్మిక మందన్న (10) చోటు దక్కించుకోవడం విశేషం.

నీలి రంగులో నికితా దత్తా యొక్క ట్రెండీ ఫోటోషూట్